

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

శుక్రవారం 20-03-2026 పేజీలు: 17


## చందనోత్సవానికి
# పటిష్టమైన భద్రత

- సింహగిరిపై క్షేత్రస్థాయిలో పరిశీలించిన సీపీ,ఆలయ ఇఓ
- ఆలయ అధికారులకు సిపి కీలక సూచనలు
- పార్కింగ్ స్థలాలు పరిశీలిన
- కొండ పై ట్రాఫిక్ సమస్యలు లేకుండా ముందస్తు ప్రణాళిక
- ప్రతి విషయాన్ని ఈవో తో మాట్లాడి తెలుసుకున్న సీపీ.. శంఖబత్ర బాగ్చి



3వ పేజీలో

## వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో
# ఉగాది ఉత్సవం..

2వ పేజీలో



- కార్మిక, కర్షక వర్గాలకు లాభాలు
- వ్యవసాయ, సాంకేతిక రంగాల్లో పురోగతి సంకేతాలు





4లో

# పసిపాపపై పాశవికం

# వీఎంఆర్‌డీఏ లో డిజిటల్ విప్లవం

- 'విస్టా', ఎస్‌టీఎంఎస్ యాప్‌లు ఆవిష్కరణ
- పర్యాటక సేవలు ఇక అరచేతిలో
- 'స్మార్ట్'గా మారిన టప్పాల్స్ మేనేజ్‌మెంట్
- పారదర్శకత, జవాబుదారీతనమే లక్ష్యం
- చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్





2వ పేజీలో

## నూకలమ్మ కు కలెక్టర్లు
# పట్టు వస్త్రాల సమర్పణ



2వ పేజీలో




# వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో ఉగాది ఉత్సవం..

**విశాఖసిటీ, మార్చ్ 19, మేజర్‌న్యూస్:** పరాభవ నామ సంవత్సరంలో విశాఖపట్నం జిల్లా అభివృద్ధి పథంలో మరింత వేగంగా దూసుకెళ్తుందని పంచాంగ కర్తలు స్పష్టం చేశారు. వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించిన ఉగాది వేడుకల్లో ఈ ఏడాది ఫలితాలను వెల్లడించారు. బ్రహ్మశ్రీ అక్కాజోస్యుల రమేష్ శర్మ, గిరి శ్రీనివాస శర్మలు పంచాంగ శ్రవణంలో మాట్లాడుతూ దేశ, రాష్ట్రాల ఆర్థిక వృద్ధి రేటు పెరిగే అవకాశం ఉందని, నిత్యావసర ధరలు తగ్గుముఖం పట్టవచ్చని తెలిపారు. భూముల ధరలు పెరగడం, పెద్ద సంస్థల కార్యకలాపాలు చురుకుగా సాగడం వంటి పరిణామాలు కనిపిస్తాయని అంచనా వేశారు. కార్మిక, కర్షక వర్గాలకు లాభాలు చేకూరతాయని, వ్యవసాయం, సాంకేతిక రంగాల్లో స్పష్టమైన పురోగతి కనిపిస్తుందని పేర్కొన్నారు. విద్య, వైద్య, సంక్షేమ రంగాల్లో ప్రభుత్వాలు మరింత ప్రాధాన్యత ఇస్తాయని, కొత్త పరిశోధనలు వెలుగులోకి వస్తాయని తెలిపారు. అలాగే, రైతులకు అనుకూలంగా వర్షాలు కురిసి పంటలు బాగా పండే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అయితే తుఫాన్లు, భూకంపాలు, రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నప్పటికీ, సమర్థ పరిపాలనతో నష్టాన్ని తగ్గించవచ్చని సూచించారు. వేదపారాయణాలు, శాస్త్రోక్త పూజల మధ్య వైభవంగా జరిగిన ఈ వేడుకల్లో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

**– అహంకారం విడిచి ఆనందంగా జీవించాలి: గంటా శ్రీనివాసరావు**

ఉగాది నూతన ఆరంభానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ కొత్త ఆశలు, సంకల్పాలతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వినయం, పరస్పర గౌరవం సమాజ అభివృద్ధికి కీలకమని అన్నారు.

**– పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరం: కలెక్టర్**

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ మాట్లాడుతూ ఉగాది పండుగ జీవన సత్యాలను తెలియజేసే పండుగ అని పేర్కొన్నారు. నగర శుభ్రత, పర్యావరణ పరిరక్షణలో ప్రజలు, అధికారులు కలిసి పని చేయాలని సూచించారు.

**– విశాఖ కొత్త అధ్యాయాన్ని లిఖిస్తుంది: వీఎంఆర్డీఏ కమిషనర్**



వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్ మాట్లాడుతూ విశాఖ భవిష్యత్తులో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో కొత్త మైలురాళ్లు సాధిస్తుందని అన్నారు. ప్రభుత్వం–ప్రజలు కలిసి ముందుకు సాగితే విశాఖ మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, కవి సమ్మేళనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కళాకారులను అతిథులు సత్కరించారు.

# వీఎంఆర్‌డీఏలో డిజిటల్ విప్లవం

**– పర్యాటక సేవలు ఇక అరచేతిలో – 'స్మార్ట్'గా మారిన టప్పాల్స్ మేనేజ్‌మెంట్ – పారదర్శకత, జవాబుదారీతనమే లక్ష్యం – చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్**

**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరంలో పర్యాటకులకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించే దిశగా విశాఖపట్నం మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) కీలక అడుగు వేసింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ రూపొందించిన విస్టా (వీఎంఆర్‌డీఏ ఇంటిగ్రేటెడ్ స్మార్ట్ టికెటింగ్ యాప్), ఎస్‌టీఎంఎస్ (స్మార్ట్ టప్పల్స్ మేనేజ్‌మెంట్ సిస్టం) మొబైల్ అప్లికేషన్‌లను గురువారం వీఎంఆర్‌డీఏ కార్యాలయంలో ఆవిష్కరించారు. చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్‌తో కలిసి ఈ యాప్‌లను ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా పారదర్శక పాలన, పర్యాటక రంగంలో డిజిటల్ సంస్కరణలపై వారు కీలక వ్యాఖ్యలు చేశారు.

**– పర్యాటక రంగంలో సరికొత్త ఒరవడి**

పర్యాటకపరంగా విశాఖ నగరం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్న తరుణంలో, సందర్శకులకు అందించే డిజిటల్ సేవలను మరింత విస్తృతం చేస్తున్నామని చైర్మన్ ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు. గతంలో వీఎంఆర్‌డీఏ పరిధిలోని పార్కులు, మ్యూజియంలు లేదా ఇతర పర్యాటక ప్రాంతాలను సందర్శించాలంటే పర్యాటకులు టికెట్ కౌంటర్ల వద్ద గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడాల్సి వచ్చేదని, ఆ ఇబ్బందులకు స్వస్తి పలికేందుకే ఈ 'విస్టా' యాప్‌ను అందుబాటులోకి తెచ్చామని ఆయన వివరించారు. ఈ అప్లికేషన్ ద్వారా పర్యాటకులు తమ మొబైల్ ఫోన్ ఉపయోగించి ఎక్కడి నుంచైనా సులభంగా టికెట్లు పొందవచ్చని, దీనివల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా పర్యాటక అనుభూతి మరింత మెరుగుపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**– అరచేతిలోనే అన్ని సేవలు**

ఈ నూతన యాప్ కేవలం ప్రవేశ టికెట్లకే పరిమితం కాకుండా మరిన్ని సౌకర్యాలను కల్పిస్తోందని చైర్మన్ వెల్లడించారు. వీఎంఆర్‌డీఏ పరిధిలోని వేదికలు, కళ్యాణమండపాలను కూడా ఇకపై ఆన్‌లైన్ ద్వారానే బుక్ చేసుకునే వీలుంటుందని ఆయన తెలిపారు. దీనివల్ల టికెటింగ్ ప్రక్రియ, సందర్శకుల సంఖ్య, రెవెన్యూ వంటి అంశాల్లో అత్యంత పారదర్శకత నెలకొంటుందని పేర్కొన్నారు. ఈ సేవలను నగరవాసులతో పాటు దేశవిదేశీ పర్యాటకులకు కూడా పరిచయం చేస్తామని, ప్రజలందరూ ఈ సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అరచేతిలో స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు, ఎలాంటి జాప్యం లేకుండా పర్యాటక ప్రాంతాల్లోకి ప్రవేశించవచ్చని ఆయన స్పష్టం చేశారు.

**– పాలనలో పారదర్శకతకు పెద్దపీట**

పరిపాలనా విభాగంలో కూడా సాంకేతికతను జోడించి జవాబుదారీతనాన్ని పెంచుతున్నామని మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్. తేజ్ భరత్ ఈ సందర్భంగా తెలిపారు. కార్యాలయాల్లో ఫైళ్ల కదలికను, ప్రజల నుంచి వచ్చే వినతులను పర్యవేక్షించేందుకు టప్పాల్స్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆయన వెల్లడించారు. ఇకపై టప్పాల్స్ విధానం అంతా ఈ యాప్ ద్వారానే జరుగుతుందని, దీనివల్ల సిబ్బందిలో బాధ్యత పెరగడమే కాకుండా పనుల్లో వేగం పుంజుకుంటుందని ఆయన వివరించారు. ఆధునిక సాంకేతికతను జోడించడం వల్ల అటు పర్యాటకులకు, ఇటు సామాన్య ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి మురళీ కృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ముఖ్య గణాంకాధికారి హరిప్రసాద్‌లతో పాటు పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, మధుసూదన రావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు సింగ్, రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

# గాజువాకలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్



**– 8 వాహనాలు స్వాధీనం**

**పెద గంట్యాడ : మేజర్‌న్యూస్:** విశాఖలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత స్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో ఈ కార్డన్ ఆపరేషన్‌లో పోలీసులు ప్రతి ఇంటిని నిశితంగా తనిఖీ చేశారు. అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అలాగే రహదారులపై వాహనాల తనిఖీలు చేపట్టి, సరైన ధృవపత్రాలు లేని 8 వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత యజమానులపై



చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. నగరంలో నేరాల నియంత్రణకు ఇలాంటి ఆపరేషన్లు కొనసాగుతాయని, ప్రజలు పోలీసులకు సహకరించాలని పోలీసు అధికారులు విజ్ఞప్తి చేశారు.

# చందనోత్సవానికి పటిష్టమైన భద్రత ఏర్పాట్లు

- సింహగిరిపై క్షేత్రస్థాయిలో పరిశీలించిన సీపీ, ఆలయ ఇఓ
- ఆలయ అధికారులకు సిపి కీలక సూచనలు
- పార్కింగ్ స్థలాలు పరిశీలిన
- కొండ పై ట్రాఫిక్ సమస్యలు లేకుండా ముందస్తు ప్రణాళిక
- ప్రతి విషయాన్ని ఈవో తో మాట్లాడి తెలుసుకున్న
- సీపీ.. శంఖబ్రత బాగ్చి

**(క్రైం బ్యూరో : మేజర్‌న్యూస్)**





సింహాచల క్షేత్రంలో అత్యంత వైభవంగా జరిగే 'చందనోత్సవం' సందర్భంగా ఎటువంటి ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పగడ్బందీ పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు.గురువారం ఆయన ఆలయ అధికారులతో కలిసి కొండపైన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో స్వయంగా పర్యవేక్షించారు. ఈ పర్యటనలో భాగంగా సీపీ దేవస్థానం ఈఓ జె. వెంకటరావు, డిప్యూటీ ఇంజనీర్ రామరాజు, ఇతర అధికారులతో కలిసి క్యూలైన్లు, హోల్డింగ్ పాయింట్ల ఏర్పాటు ప్రదేశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అనంతరం సిపి మాట్లాడుతూ ఈసారి జరిగే చందనోత్సవం కార్యక్రమానికి భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అలాగే ఆలయ అధికారులు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని శాఖలు కలిసి సమిష్టిగా పనిచేస్తున్నట్లు వెల్లడించారు.ముఖ్యంగా పోలీసు శాఖ ఈ కార్యక్రమానికి తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఎక్కడ కూడా భక్తులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అలాగే అసాంఘిక శక్తుల నుంచి భక్తులకు రక్షణ కల్పించేందుకు పటిష్ట చర్యలు తీసుకొనున్నట్లు చెప్పారు.భక్తులకు సౌకర్యాలు కల్పించే విషయంలోనూ, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం , పోలీస్ యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలియజేశారు. 'ఫ్రీ" దర్శనం క్యూలైన్లు రూ.300 లు, రూ.100 ల క్యూలైన్లలో భక్తుల రద్దీని క్రమబద్ధీకరించడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. భక్తులు గంటల తరబడి నిలబడకుండా ఉండేలా క్యూలైన్లు, వద్ద హోల్డింగ్ పాయింట్లను ఏర్పాటు చేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



భక్తులు బస్సులు ఎక్కే దగ్గర దిగే దగ్గర హోల్డింగ్ పాయింట్ల ఏర్పాటు చేసి ఆర్టీసీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది సమన్వయంతో భక్తులకు సౌకర్యాంతంగా ప్రయాణం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు.రద్దీని నియంత్రించడానికి ఎక్కడికక్కడ హోల్డింగ్ పాయింట్లను ఏర్పాటు చేయాలని,దీనివల్ల భక్తులు అలసట చెందకుండా ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకోగలరని ఆయన పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్ల వెంట తగినన్ని వాష్‌రూమ్స్ (మరుగుదొడ్లు) అందుబాటులో ఉంచాలని,మంచినీటి సదుపాయం నిరంతరం ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. చెప్పుల స్టాండ్ల వద్ద రద్దీని దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. భద్రత కోసం అక్కడ అదనపు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, దేవస్థానం సిబ్బందితో పాటు పోలీసు బలగాలను కూడా మోహరిస్తామని వెల్లడించారు. ఘాట్ రోడ్డు, కొండపైన, కొండ కింద పార్కింగ్ విషయంలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక ప్రణాళికతో వ్యవహరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గోపాలపట్నం సి.ఐ. సన్యాసినాయుడు, ట్రాఫిక్ సి.ఐ. సురేష్, ఎస్.ఐ.రామారావు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు స్వామివారి నిజరూప దర్శనం సులభతరంగా, ప్రశాంతంగా జరిగేలా అన్ని విభాగాలు అప్రమత్తంగా ఉండాలని సీపీ స్పష్టం చేశారు.

# డ్రగ్స్‌కు దూరంగా ఉండండి..

**- యువతి కి హెచ్చరించిన సీపీ శంఖబ్రతబాగ్చి**




**డాబాగార్డెన్స్, మేజర్‌న్యూస్:** మాదక ద్రవ్యాలు వ్యక్తి జీవితాన్నే కాదు, కుటుంబాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తాయని విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి పేర్కొన్నారు. డ్రగ్స్‌కు బానిసైతే ఆరోగ్యం, భవిష్యత్ పూర్తిగా నాశనం అవుతాయని ఆయన యువత కి హెచ్చరించారు. యువత ముఖ్యంగా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మంచి అలవాట్లు పెంపొందించుకోవాలని ఆరోగ్యం విలువ తెలుసుకోవలని చెప్పారు. సమాజంలో డ్రగ్స్ వ్యాప్తిని అరికట్టడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే 1972 హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి పోలీసులకు తెలియజేయాలని సీపీ కోరారు. ప్రజల సహకారంతోనే మాదక ద్రవ్యాల నిర్మూలన సాధ్యమని మరోసారి స్పష్టం చేశారు.




## నూకలమ్మ కు కలెక్టర్లు పట్టు వస్త్రాల సమర్పణ



అనకాపల్లి, మేజర్ న్యూస్: ఉమ్మడి విశాఖ జిల్లాలో కొలువుదీరిన అనకాపల్లి నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ఆలయం ఆధ్యాత్మిక శోభ తో తరించింది.నూకలమ్మ అమ్మవారి కి అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్,అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ దంపతులు అమ్మవారిని దర్శించి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఉగాది సందర్భంగా ఆలయంలో పంచాంగ శ్రవణం, నూతన సంవత్సర ఫలితాలను అర్చకులు భక్తులకు పంచాంగం ను వివరించారు. జీవితంలో సుఖదుఃఖాలను సమానంగా స్వీకరించి ముందుకు సాగాలనే సందేశాన్ని ఉగాది పండుగ అందిస్తుందని పేర్కొన్నారు. పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.గురువారం ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.నూకలమ్మ అమ్మవారు ఉత్సవాలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, ప్రసాదం, క్యూలైన్ నిర్వహణ వంటి సౌకర్యాలు కల్పించారు. ఉగాది వేళ ఆలయంలో నిర్వహించిన పూజలు, పంచాంగ శ్రవణం, భక్తుల రద్దీతో నూకాలమ్మ ఆలయం ఆధ్యాత్మికంగా మెరిసింది.

## జాతర శిల్పారామంలో ఉగాది సంబరాలు

**- అలరించిన జయశ్రీ కూచిపూడి నృత్య నికేతన్ చిన్నారులు**

**మధురవాడ, మార్చ్ 19, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జాతర శిల్పారామంలో గురువారం ఉగాది పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు జయశ్రీ కూచిపూడి నృత్య నికేతన్ చిన్నారులచే నిర్వహించారు. జానపద నృత్యములు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మహాగణపతి, వేణు గాన సమోహనం, రామరామ, అదిగో అల్లదిగో, పలుకే బంగారమాయే, పౌర్ణమి, అష్టలక్ష్మి, ఐగిరినందిని అనే గీతాలకు నృత్య ప్రదర్శన ప్రదర్శించారు. ఈ గీతాలకు యశస్వి, సాక్షిత, సంతోష ప్రియ, చైత్ర, నిత్య ప్రియ, భాను, హర్షిని నృత్యం



చేసి అలరించారు. ఈ గీతాలకు జయశ్రీ నృత్య దర్శకత్యం వహించారు. శిల్పారామం పరిపాలన అధికారి రమేష్ రెడ్డి చిన్నారులను అభినందించి వివరాలను ప్రకటన ద్వారా వెల్లడించారు.




# నిరుపయోగంగా ఉన్న సంపద తయారీ కేంద్రాలు

### - చోద్యం చూస్తున్న అధికారులు




**రావికమతం, మార్చి 19, మేజర్‌న్యూస్:** మండలంలో వివిధ పంచాయతీలలో నిర్మించిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు నిరుపయోగంగా ఉన్నాయి. పంచాయతీ పరిధిలో సేకరించిన తడి, పొడి చెత్త ను సంపద తయారీ కేంద్రానికి తరలించి వర్మీ కంపోస్ట్ తయారు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. దీనికోసం ఒక్కొక్క పంచాయతీలో నాలుగు లక్షల రూపాయలు వచ్చింది సంపద తయారీ కేంద్రాల్లో నేర్పించారు. వీడి నిర్వహణకు ప్రతి పంచాయతీకి షెడ్ మిత్ర ను కూడా నియమించారు అయితే మండలంలో దాదాపు అన్ని పంచాయతీలలోనూ సంపద తయారీ కేంద్రాలు వృధాగా పడి ఉన్నాయి. పర్యవేక్షణ లోపం వలన తయారీ కేంద్రాలు మూలకు చేరుకున్నాయని తెలుస్తుంది. చెత్త తరలింపుకు పారిశుధ్య కార్మికులు నిరాకరిస్తున్నారని గర్ణికం కార్యదర్శి నాగేశ్వరరావు తెలిపారు. రావికమతం, గుమ్మలపాడు, గుడ్డిప తదితర పంచాయతీలలో కూడా పర్యవేక్షణ లోపం వలన సంపద తయారీ కేంద్రాలు మూలక చేరుకున్నాయి.

# పసిపాపపై పాశవికం

### - గంటల్లోనే నిందితుడు కటకటాల వెనుక



**అనకాపల్లి, మార్చి 19, మేజర్‌న్యూస్:** సభ్య సమాజం తలదించుకునేలా... మానవత్వం మట్టికరిపించేలా. ఏడేళ్ల పసిపాపపై ఓ కామాంధుడు పాశవికంగా అత్యాచారం చేసిన ఘటన అనకాపల్లి మండలాన్ని షాక్‌కు గురిచేసింది. పోలీసుల కథనం ప్రకారం. బుధవారం సాయంత్రం తన ఇద్దరు కుమార్తెలతో పాటు మేనకోడలిని తీసుకుని ఓ మహిళ బంధువుల గ్రామానికి వచ్చింది. ఇంటి ముందు అమాయకంగా ఆడుకుంటున్న చిన్నారిని గమనించిన నిందితుడు సీతిని రాజు (57) మాయమాటలు చెప్పి పైకి రా... ప్రోగ్రామ్ చూపిస్తా అంటూ మేడపైకి తీసుకెళ్లాడు. అక్కడ ఎవరూ లేని చోటికి తీసుకెళ్లి ఆ బాలికపై దారుణంగా అత్యాచారం చేశాడు. అనంతరం ఈ విషయం బయటపెడితే చంపేస్తానని బెదిరించి దిగిపోయాడు. భయంతో వణికిపోయిన పాప కిందకు వచ్చి కన్నీళ్లతో తల్లికి చెప్పడంతో అసలు ఘోరం బయటపడింది. కుటుంబ సభ్యులు నిర్ధారించుకొని పోలీసులకు సమాచారం అందించారు. ఇదే సమయంలో నిందితుడు పరారయ్యాడు. కేసు నమోదు చేసిన వెంటనే పోలీసులు యాక్షన్‌లోకి దిగారు. అనకాపల్లి రూరల్ సీఐ అశోక్ కుమార్, ఎస్ఐ రవికుమార్ నేతృత్వంలో ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టి ఘటన జరిగిన గంటల్లోనేమార్టూరు పంచాయతీ పరిధిలోని గుంకలలోవ గ్రామ శివారులో నిందితుడిని పట్టుకుని అరెస్ట్ చేశారు. బాధిత చిన్నారిని వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ కేసులో వేగంగా స్పందించి నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసు బృందాన్ని డీఎస్పీ శ్రావణి అభినందించారు. పాపపై పాశవికానికి కఠిన శిక్ష తప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ఘనంగా ఉగాది వేడుకలు

### - అమ్మవారిని దర్శించుకున్న కలెక్టర్ విజయ్ కృష్ణన్ దంపతులు

**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 19, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు రాష్ట్ర పండుగ గా గుర్తింపు పొందిన అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో గురువారం ఘనంగా ఉగాది వేడుకలను నిర్వహించారు.ఉగాది పర్వదినం సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ (దంపతులు)అమ్మవారికి ప్రత్యేక పూజల నిర్వహించారు, వీరిని మాజీ మంత్రి,శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్, జాయింట్ కలెక్టర్ శౌర్యామన్ పటేల్ ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవిందు సత్యనారాయణ దంపతులు, రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, డి సి ఎన్ సుజాత, ఏసి సుధారాణి, ఆలయ ధర్మకర్తలు సూరే



సతీష్ కుమార్,దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్ కుమార్, మారిశెట్టి శంకర్రావు,కాండ్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్,వడ్డాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# అందలాపల్లిలో అక్రమ లేఅవుట్ కలకలం

### - ముడుపులు మత్తులో పంచాయితీ రేంజ్ అధికారులు లేఅవుట్ పేరుతో ప్రభుత్వ భూమి కబ్జాకుస్కె - మామూళ్ల మత్తులో మైనింగ్ శాఖ.. గెడ్డ ఆక్రమణపై కనీస స్పందన లేదు



**అచ్యుతాపురం రూరల్, మార్చి 19, మేజర్‌న్యూస్:** కొండకర్ల పంచాయతీ పరిధిలోని అందలాపల్లిలో అక్రమ లేఅవుట్ వ్యవహారం రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతున్నా, సంబంధిత శాఖల నిర్లక్ష్యం విమర్శలకు తావిస్తోంది. ముఖ్యంగా మైనింగ్ శాఖ అధికారులు మామూళ్లకు అలవాటు పడిపోయి అసలు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.అనుమతులు లేకుండా లేఅవుట్ వేయడమే కాకుండా, సమీప కొండవాలు ప్రాంతంలో నిర్భందంగా గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నాయి. గెడ్డను పూడ్చివేస్తూ ప్రకృతి సహజ ప్రవాహాన్ని అడ్డుకుంటున్నా, మైనింగ్ శాఖ అధికారులు కనీస తనిఖీలు చేయకపోవడం అనుమానాలకు దారి తీస్తోంది.స్థానికుల ప్రకారం, వారం రోజులుగా భారీ యంత్రాలతో తవ్వకాలు జరుగుతున్నప్పటికీ అధికారులు కన్నెత్తి చూడకపోవడం వెనుక మామూళ్ల వ్యవహారం ఉందనే అనుమానం బలపడుతోంది. “అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు.. మామూళ్లు అందుతున్నందుకే చర్యలు తీసుకోవడం లేదు” అంటూ గ్రామస్తులు ఘాటుగా విమర్శిస్తున్నారు.ఇక గెడ్డను మట్టితో, నరికివేసిన చెట్లతో పూడ్చివేయడం వల్ల వర్షాకాలంలో నీటి ప్రవాహం అడ్డంకి ఏర్పడి గ్రామం ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అక్రమ తవ్వకాలు, భూకబ్జాలు స్పష్టంగా కనిపిస్తున్నా మైనింగ్ శాఖ సహా రెవెన్యూ, పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని మైనింగ్ శాఖ నిర్లక్ష్యంపై విచారణ జరిపి, అక్రమ లేఅవుట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# స్పీకర్ అయ్యన్నపాత్రుడు నివాసంలో ఘనంగా ఉగాది వేడుకలు..

### - పండుగల నిర్వహణపై కీలక సూచనలు - త్వరలో జరగబోయే మరిడమ్మ పండగను జయప్రదం చేయాలి.. స్పీకర్ అయ్యన్న పిలుపు



**నర్సీపట్నం, మార్చి 19, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నివాసంలో శ్రీ “పరాభవ” నామ సంవత్సర ఉగాది వేడుకలు, పంచాంగ శ్రవణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో స్పీకర్ సతీమణి, కౌన్సిలర్ పద్మావతి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, ఆయన సతీమణి డాక్టర్ సువర్ణ, చింతకాయల రాజేష్, ఆయన సతీమణి దివ్య రాజేష్ తదితర కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య చింతకాయల రాజేష్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, పండితులు నూతన సంవత్సర పంచాంగ శ్రవణాన్ని పఠించారు. ఈ శుభ సందర్భంగా ఇటీవల నూకాంబిక అమ్మవారి పండుగను అత్యంత వైభవంగా, విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులను స్పీకర్ అయ్యన్నపాత్రుడు, విజయ్, రాజేష్ లు ఘనంగా సత్కరించారు. అనంతరం విచ్చేసిన వారందరికీ ఉగాది పచ్చడి, పులిహోర, తీపి పదార్థాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. నూకాంబిక అమ్మవారి పండుగను మునుపెన్నడూ లేని విధంగా అత్యంత వైభవంగా నిర్వహించామని, నర్సీపట్నంలో నిర్వహించిన పబ్లిక్ సర్వేలో కూడా ప్రజలంతా ఈ పండుగ పట్ల ఎంతో సంతోషం వ్యక్తం చేశారని స్పష్టం చేశారు. ఈ విజయం ఏ ఒక్కరిదో కాదని, రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరిదీ అని ఆయన కొనియాడారు. పండుగకు సహకరించిన ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా భక్తులకు సేవలందించిన వారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పండుగ ఖర్చులు పోనూ అమ్మవారికి నిధులు కూడా మిగిలాయని, భక్తులు వేసిన కానుకలతో హుండీ ఆదాయం పెరిగిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న మరిడమ్మ పండుగ గురించి కూడా ఆయన పలు కీలక సూచనలు చేశారు. పండుగ నిర్వహణ విధానంలో కాలానినుగుణంగా మార్పులు తీసుకురావాలని సూచించారు. గురు, శుక్ర, ఆదివారాల్లో కుంకుమ పూజలు నిర్వహించడం ద్వారా ఆలయానికి మరింత ఆదాయం సమకూర్చే అవకాశాలను పరిశీలించాలన్నారు. రాబోయే మరిడమ్మ పండుగను కూడా ప్రజలందరి సహకారంతో సమిష్టిగా, అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.




## పల్లెలలో ఉగాది పర్వదిన వేడుకలు

**గ్రామాలలో పంచాంగ శ్రవణాలు.. దేవాలయాలలో భక్తుల ప్రత్యేక పూజలు**



**పూసపాటిరేగ, మార్చి 19 (మేజర్ న్యూస్) :** ఉగాది నూతన పరాభవ నామ సంవత్సరం వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. పల్లెల్లో ఉన్న తెలుగు లోగిళ్లలో పంచాంగ శ్రవణాలతోపాటు దేవాలయాలలో నూతన ఏడాదిలో శుభాలను చేకూర్చాలని కోరుతూ భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. మండలంలోని కందివలస సమీపంలో ఉన్న మహిమాన్విత షిరిడి సాయి ఆలయంలో ఉదయం వేకువ జాము నుంచే భక్తులు కిటకిటలాడారు. సాయి స్తూపంతో పాటు షిరిడి సాయి నామాలను స్మరించుకుంటూ 108 ప్రదక్షిణలు నిర్వహించడమే కాకుండా షిరిడి సాయి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయంలో షడ్రుచులతో కూడిన మామిడి పచ్చడి రుచిలను భక్తులు ఆరగించే విధంగా ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కొవ్వాడలో స్వయంభు వెలసిన శివాలయానికి కూడా గురువారం భక్తులు కిటకిటలాడారు. వేకువ జాము నుంచే భక్తులు రుద్రునికి పూజలను నిర్వహించి తన్మయత్వం చెందారు. పూసపాటిరేగ శివాలయంలో కూడా భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించి శివ నామస్మరణతో భక్తులు పునీతమయ్యారు. కుమిలి ద్వాదశ దేవాలయాల్లో ఉన్న కాళికాదేవి అమ్మ వారితో పాటు ఉప ఆలయాలను కూడా భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించగా ఆలయ నిర్వహకులు షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి ను భక్తులకు అందజేసి ఉగాది విశిష్టతను ఆలయ అర్చకులు వివరించారు. ఈ సందర్భంగా ద్వాదశ దేవాలయంలో బేబేరుల కళ్యాణాలతోపాటు ఆలయాల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్న అర్చకులు సాయి ప్రసాద్, కొమ్మపల్లి సాయి కృపాకర్లకు ప్రత్యేక సన్మానాన్ని ఆలయ కార్య నిర్వహణ అధికారి వెంకటరమణ నిర్వహించారు. గ్రామాల్లో ఉన్న రామాలయాల్లో కూడా ఉగాది విశిష్టతతో పాటు పంచాంగ శ్రవణాన్ని ఆలయ పురోహితులు నిర్వహించగా ఆయా గ్రామాల పెద్దలు హాజరై తెలుగు సంవత్సరాది లో భవిష్యవాణి పురోహితులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఉగాది పచ్చళ్ళు రామాలయాల్లో ఏర్పాటు చేసి ఆలయానికి వచ్చిన ఉగాది పచ్చడి రుచిలను చూసి తన్మయత్వం చెందారు.

## యువ స్పందన ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనం



**విజయనగరం (మేజర్ న్యూస్) :** శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని విజయనగరం పట్టణంలోని గురజాడ స్వగృహం లో యువ స్పందన సాహితీ సంస్థ ఆధ్వర్యంలో కవిసమ్మేళనం నిర్వహించారు. పలువురు కవులు, గాయకులు ఉగాది విశిష్టతను, తెలుగువారి సంప్రదాయాలను వివరిస్తూ కవీతాగానం చేశారు. వర్తమాన సమాజంలో పరిస్థితులకు అద్దం పడుతూ పలువురు కవితలు వినిపించారు. మానాపురం రాజాచంద్రశేఖర్, సాలూరు సంతోషి, మరువాడ భానోజీరావు, భళ్లమూడి నాగేంద్రప్రసాద్, భళ్లమూడి ధరణీశ్వరి,భళ్లమూడి దివ్యలక్ష్మి సాహితి, కొల్లూరు పద్మజ, కుసుమంచి శ్రీదేవి, రెడ్డి శంకరరావు,మిరియాల కృష్ణా రావు, రత్నాల బాలకృష్ణ తదితరులు కవితలు వినిపించారు. యువస్పందన అధ్యక్షుడు డాక్టర్ బొద్దూరు విజయేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కవి సమ్మేళనాన్ని కె.బాపూజీ, మానాపురం రాజాచంద్రశేఖర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో చెరుకు తోట దగ్ధం

## – రైతుకు రూ.70 వేల నష్టం





**బాడంగి, మార్చి 19 (మేజర్ న్యూస్) :** మండలంలోని చిన్న భీమవరం గ్రామంలో గురువారం జరిగిన అగ్నిప్రమాదంలో రెండు ఎకరాల చెరుకు తోట దగ్ధమైంది. గ్రామానికి చెందిన పితాపురం శ్రీను, స్థానిక రైతుల వద్ద నుంచి భూమిని కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నారు.పాత చెరువు సమీపంలో ఉన్న ఆయన చెరుకు తోటలో మధ్యాహ్నం సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో వేగంగా వ్యాపించిన మంటలు మొత్తం చెరుకు తోటను ఆవహించాయి. అంతేకాకుండా, కోతకు సిద్ధంగా ఉంచిన చెరుకును ట్రాక్టర్‌లో లోడ్ చేయడానికి సిద్ధం చేసిన సమయంలోనే మంటలు వ్యాపించడంతో ఆ చెరుకు కూడా పూర్తిగా కాలిపోయింది.

దీంతో రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో సుమారు రూ.70 వేల ఆస్తి నష్టం సంభవించినట్లు అగ్నిమాపక అధికారి రామ సూర్యారావు తెలిపారు. నష్టపోయిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు విజ్ఞప్తి చేశారు.

# రామతీర్థంలో వసంత నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**నెల్లిమర్ల, మార్చి 19 (మేజర్ న్యూస్) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామచంద్ర స్వామి దేవస్థానంలో పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం వసంత నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. చైత్ర శుద్ధ పాడ్యమి (ఉగాది) నుండి చైత్ర శుద్ధ దశమి వరకు నిర్వహిస్తారు. ఉగాది పర్వదినం సందర్భంగా ఆలయంలో తెల్లవారుజాము నుంచే ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అర్చకులు స్వాములు ప్రాతఃకాలార్చన, బాలభోగం వంటి నిత్య కైంకర్యాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులను ఆస్థాన మండపానికి వేంచేపు చేయడంతో ప్రధాన క్రతువు మొదలైంది. విశ్వక్సేన ఆరాధన, స్వస్తి పుణ్యాహవచనం, రుత్విక్ వరణం నిర్వహించి, యాగశాలలో అగ్నిప్రతిష్టాపన, అంకురారోపణ గావించారు.

లోక కళ్యాణార్థం సుందరకాండ హవనాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 40 మంది శ్రీవైష్ణవ రుత్వికులతో శ్రీమద్రామాయణ పారాయణం, సుందరకాండ దివ్య ప్రబంధ సేవాకాలం జరిపించారు. శ్రీరామ, శ్రీలక్ష్మి మూల మంత్ర జపాలతో పాటు, శత సహస్ర నామ తులసీ దళార్చన, కుంకుమార్చనలు భక్తుల సమక్షంలో నిర్వహించారు. సాయంత్రం వేళ ఆలయ ప్రాంగణంలో పండితులు కొత్త ఏడాది (పరాభవ నామ సంవత్సరం) ఆదాయ వ్యయాలు, రాజపూజ్య అవమానాలను వివరిస్తూ పంచాంగ శ్రవణం వినిపించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సహాయ కమిషనర్ వై.శ్రీనివాస రావు, ఆలయ సిబ్బంది, మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉగాది కావడంతో జిల్లా నలుమూలల నుండి భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

## వైభవంగా తెలుగు సంవత్సరాది ఉగాది సంబరాలు



**లక్క వరపు కోట మార్చి 19 (మేజర్ న్యూస్) :** మండలంలో గురువారం తెలుగు సంవత్సరాది ఉగాది సంబరాలు వైభవం గా ప్రజలు నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా తెల్ల వారు జామునే నిద్ర లేచి ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులు వేసి అభ్యన్గన స్నానాలు చేసి ఇష్ట దైవం కి పూజలు చేసి సద్రుచుల ఉగాది పచ్చడి భగవంతుని కి నైవేద్యం గా సంపర్పించి ఆట పాటలతో సందడి చేసి ఉగాది పచ్చడిని ప్రసాదం గా అందరికి పంచి సాయంత్రం ఆయా దేవాలయ ప్రాంగణం లో వేద పండితులు వినిపించే పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. తమ రాసి ఫలాలు వాటి ద్వారా వచ్చే ఈ పరాభవ నామ సంవత్సరం ఇచ్చే సంవత్సర ఫలాలు తెలుసు కుని లెక్కలు వేసుకుని ఇలా ఈ ఉగాది వేడుకలు ద్వారా ఈ ఏడాదికి సరిపడా ఆలోచనలు మనసులలో నింపుకుని కొత్త సంవత్సరాది ఉగాదికి ఆహ్వానం పలికారు మహిళలు పిల్లలు తెలుగింటి ఆడ పడుచుల నిజమైన వస్త్రా ధారణలో ముచ్చట గోలిపే అలంకరణతో ఇంటి ముందు పచ్చటి తోరణాలు ఇంటిలో గుమగుమలాడే పిండి వంటకాలతో ఈ ఉగాది పండు గను ప్రజలు అందరు సంతోషంగా జరుపుకున్నారు అనే చెప్పు కోవాలి రైతులు ఈ ఏడాది లాగే వచ్చే ఏడాది కూడా ఎటువంటి విపత్తు లు వచ్చినా పాడి పంటలకు కోదువు రాకుండా కాపాడాలి అని మనసులో భగవంతున్ని కోరుకుంటూ తమ పశువులకు పూజలు నిర్వహించడం ఈ పండగలో విశేషాలు తెలుగు వారికి ఎంతో ముఖ్య మైన పండగ కనుక అందరు ఈ పండగని జరుపుకోవాలని తద్వారా మన సంస్కృతి సంప్రదాయంను కాపాడు కోవాలి అని పలువురు అన్నారు. ఇప్పటికే ఇంగ్లీష్ ఏడాదిని పండగలా జరుపుకోవడం అందరు అలవాటు చేసుకోవడం ద్వారా మన సంప్రదాయంను నేటి తరం మర్చి పోతున్న తరుణంలో ఈ ఉగాది యొక్క విశిష్టను యువతకి తెలిసేలా ప్రతి ఒక్కరూ భాద్యత తీసుకొని ఈ పండగలో అందరు భాగస్వామ్యం అయ్యేలా చూడాలి అని పలువురు సూచిస్తున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఖాసాపేట రామాలయం లో ప్రత్యేక పూజలు కుటుంబ సభ్యులు తో కలిసి నిర్వహించడం జరిగింది లలిత కుమారి ఇతర నాయకులు మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు



**ఆనందపురం, మార్చి 19, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం లో నూతనంగా ఏర్పడిన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం వేములవలస లొ ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ శ్రీ పరాభవ నామ సంవత్సర గంటల పంచాంగం తో పాటు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డబ్బీరు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆనందపురం మండలంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు తరువాత మొదటగా తెలుగు సంవత్సరాది వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడతామన్నారు. జర్నలిస్టుల సమస్యలను ప్రజా ప్రతినిధులు అధికారులు దృష్టికి తీసుకుని సమస్యను పరిష్కారానికి సాయి శక్తులా కృషి చేస్తానన్నారు. ప్రధాన కార్యదర్శి దొంతల చిన శ్రీను మాట్లాడుతూ జర్నలిస్టులు ఐక్యంగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కోశాధికారి రౌతు నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు జర్నలిస్టులు వారధిలా పనిచేస్తున్నారన్నారు. సమాజంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎరుకొండ అప్పలరాజు, కార్యదర్శి దళాయి శివ, సహాయ కార్యదర్శి బోనెల గురువులు, మెంబర్ లు మతికాన నారాయణరావు, పాండ్రంకి ప్రసాద్, తూర్పాటి నరసింహామూర్తి, ఉప్పాడ నవీన్, వెన్ని అప్పలరాజు, బంక శంకర్రావు, ముడసల శీను తదితరులు పాల్గొన్నారు.

# అనంత పద్మనాభ స్వామి ప్రధాన అర్చకునికి ఉగాది పురస్కారం



**పద్మనాభం, మార్చి 19, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలో కొలువైయున్న శ్రీ అనంత పద్మనాభ స్వామి వారి దేవాలయానికి సంబంధించిన ప్రధాన అర్చకులు పాణశీగిపల్లి సీతారామాంజనేయ స్వామి అనే ప్రధాన అర్చకునికి ఉగాది పర్వదినాన విశాఖపట్నం జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ చేతుల మీదగా ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. సీతారామాంజనేయ స్వామికి ఘనంగా సాలువతో సన్మానించి అనంత పద్మనాభ స్వామికి ప్రధాన అర్చకునిగా ఆయన శేషులు సేవలను, గురించి ప్రస్తావిస్తూ అనంతపద్మనాభ స్వామికి ప్రియ భక్తుడిగా మారిపోయారని సీతారామ రామాంజనేయ స్వామిని కొనియాడారు. పద్మనాభ మండలంలోని అనంత పద్మనాభ స్వామి ప్రధాన అర్చకునికి ఉగాది పురస్కారం రావడం ఎంతో సంతోషంగా ఉందని మండలంలో పలువురు నేతలు స్థానిక ప్రజానీకం స్థానిక గ్రామస్తులు కుటుంబ సభ్యులు తమ సంతోషాన్ని తెలియజేస్తూ సీతారామాంజనేయ స్వామికి అభినందనలు తెలియజేశారు.

# మధ్య తరగతి వర్గాలకు అందుబాటులో అన్ని నియోజకవర్గాల్లో లే-అవుట్లు

**పెందుర్తి, మార్చి 19, మేజర్‌న్యూస్:** అన్ని వర్గాలకు. మరీ ముఖ్యంగా మధ్య తరగతి వర్గాలకు అందుబాటులో ఉండే విధంగా వి.ఎం.ఆర్.డి.ఎ ఆధ్వర్యంలో లే అవుట్ల నిర్మాణం చేపడుతున్నామని వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ గారు అన్నారు. పెందుర్తి నియోజకవర్గం చినముషిడివాడ వద్ద వి.ఎం.ఆర్.డి.ఎ నూతనంగా నిర్మించిన ఎమరాల్డ్ లే-అవుట్ ను పెందుర్తి ఎమ్మెల్యే శ్రీ పంచకర్ల రమేష్ బాబు గారు, వి.ఎం.ఆర్.డి.ఎ మెట్రోపాలిటన్ కమిషనర్ శ్రీ తేజ్ భరత్, ., గార్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖ రూపురేఖలు మారుతున్నాయని. విశాఖ తో పాటుగా ఉత్తరాంధ్ర కూడా అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. అన్ని వర్గాల వారికి నివాస స్థలాలు అందుబాటులోకి తీసుకురావటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, ఐటీ శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారు ఇప్పటికే విశాఖను ఐటీ హబ్ గా, వాణిజ్యపరంగా, పర్యాటకంగా అభివృద్ధి చేసేలా చర్యలు చేపట్టి, విస్తృత స్థాయిలో పెట్టుబడులు తీసుకురావటంతో రాబోయే కాలంలో విశాఖ ప్రపంచంలోనే మేటి నగరంగా అభివృద్ధి చెందుతుందన్నారు. నగరంతో పాటు పరిసర ప్రాంతాలు కూడా విస్తరిస్తున్న తరుణంలో అందరికీ ఇళ్ల స్థలాలు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపడుతున్నామని, వి.ఎం.ఆర్.డి.ఎ కి చెందిన లే అవుట్ ల్లో స్థలాలు కొనుగోలు చేయటం అనేది అత్యంత సురక్షితమన్నారు. మెట్రోపాలిటన్ కమిషనర్ శ్రీ తేజ్ భరత్ గారు మాట్లాడుతూ ఇప్పటికే అభివృద్ధి చెందుతున్న రామవరం, గిడిజాల, పాలవలస, తుని వలస, భీమిలి దరి అన్నవరం, అగ్రహారం, విజయనగరం జిల్లా రఘుమండ, జియ్యన్నవలస, గరివిడి వంటి ప్రాంతాల్లో లే అవుట్ల అభివృద్ధి చేశామని,



అలానే ప్రస్తుతం చినముషిడివాడ వద్ద వి.ఎం.ఆర్.డి.ఎ కి చెందిన సుమారు 4.70 సెంట్ల విస్తీర్ణం గల భూమిలో 77 నివాస స్థలాలతో లేఅవుట్ ను అందుబాటులోకి తీసుకొనిరావడం జరిగిందన్నారు. ఇందుకోసం సుమారు రూ 3 కోట్లను ఖర్చు చేశామన్నారు. ఇక్కడ పచ్చదనం తో పాటు విద్యుత్ లైట్లు, సి సి రహదార్లు, భూగర్భ డ్రైనేజ్, నీటి సరఫరా వంటి సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ ఏడాది మరో 1000 నివాస స్థలాలు అందుబాటులోకి వచ్చేట్లుగా మరిన్ని లే అవుట్ల అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ శ్రీ వినయ్ కుమార్ గారు, పర్యవేక్షక ఇంజనీర్లు శ్రీ భవాని శంకర్ , శ్రీ మధుసూదన రావు , ప్రధాన గణాంకాధికారి శ్రీ హరి ప్రసాద్, కార్యనిర్వహక ఇంజనీర్ సుదీర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ ప్రాంత ప్రాముఖ్యతను చాటి చెప్పేందుకు

### – కళిగాంధ్ర లిటరేచర్ ఫెస్టివల్ – 2026

**అక్కయ్యపాలెం, మార్చి 19, మేజర్‌న్యూస్:** ఈ ప్రాంత ప్రాముఖ్యత, విశిష్టత ను చాటి చెప్పేందుకు సాహితీ సంబరాలు (జాతర) కళింగాంధ్ర లిటరేచర్ ఫెస్టివల్ పేరుతో నిర్వహిస్తున్నట్లు కార్యక్రమం నిర్వాహకులు వెల్లడించారు. ఈ సాహితీ జాతర విశాఖపట్నం లోని పౌర గ్రంథాలయంలో ఈనెల 29న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ రచయితలు కవులు హాజరవుతున్నారన్నారు. ఒరిస్సా , జయపురం సంస్థానం రాజు విశ్వేశ్వర చంద్ర చూడ్ దేవ్ (కీ.శే విక్రం దేవ్ వర్మ మనవడు ) ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్టు చెప్పారు. గురువారం ఉదయం విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఉత్తరాంధ్ర అధ్యయన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య కేఎస్ చలం మాట్లాడుతూ రైటర్స్ అకాడమీ, సమతా సాహితి, సిక్కోలు బుక్స్, ఉత్తరాంధ్ర అధ్యయన వేదిక సంయుక్తంగా కళిగాంధ్ర లిటరేచర్ ఫెస్టివల్ -2026 నిర్వహించనున్నట్లు తెలిపారు. మహానది నుంచి గోదావరి వరకు మధ్యలో ఉన్న ప్రాంతం కళింగాంధ్ర అన్నారు. ముఖ్య చారిత్రిక కారణం మద్రాస్ రాష్ట్రం లోని విశాఖపట్నం, గంజాం జిల్లా లలోని తెలుగు వారి అపూర్వ సంస్కృతి. నిజానికి యీ జిల్లాలు రెండు రాష్ట్రాలు ఆంధ్ర, ఒరిస్సా గా విడిపోయినా, యిక్కడి ప్రజల జీవనసారం బ్రతుకు తీరు తూర్పు కనుమలతో గల సాన్నిహిత్యం, తీరంలో గల అనుబంధం యిక్కడ నివసిస్తున్న సామాజిక వర్గాల మధ్య విడదీయరాని బంధం గా యేర్పరచింది అన్నారు. త్రికళింగ కు చెందిన తెలుగు భాష ఆంధ్రప్రదేశ్ లో తెలుగుగా కొనసాగఎతూ ఒడియా భాష ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దుల్లోను అంతర్భాగాన ఆదివాసి కాయకష్టం చేసుకు జీవించే జనాల పోరాటాల్లో ప్రతిబింబిస్తూ వస్తో0ది. ఒరిస్సా కు చెందిన కవులు రచయితలు విశ్వవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సంపాదించి జ్ఞానపీఠ అవార్డులు పొందారు. ఉత్తరాంధ్ర కవులు రచయితలు సాహిత్య అకాడమి అవార్డులు అందుకున్నారు. ఇప్పుడు యీ ప్రాంతం స్వార్థపరుల దోపిడీ దారుల




చేతుల్లోకి వెళ్లిపోయింది. వీళ్లంతా యెక్కడ నుండో వలస వచ్చిన సెటలర్లు స్థానిక ప్రజలను అనేక విధాలుగా అపహాస్యం చేస్తున్నారు. యీ ప్రాంత జమీందారి భూములు పూర్తిగా ఆక్రమించి సొంతం చేసుకొని స్థానికులను తొలగించి వారి హక్కులను హరిస్తున్నారు. ఇక్కడ వున్న రాజకీయ, ఆర్థిక విధానాలు యీ ప్రాంత గుర్తింపును కాలరాచి వారికి అనుకూలంగా యీ ప్రాంత ప్రజలు వెనుకబడేలా చేస్తున్నారు. అందుకు అనేక రకాల యెత్తుగడలు వేస్తున్నారు. దానితో కళింగాంధ్రగా పిలిచే కళింగసీమ లేక ఉత్తరాంధ్ర ప్రత్యేకత ను కొల్పోతోంది. దీనితో యీ ప్రాంతానికే సొంతమయిన యాస, బాస, సాహిత్యం, సంస్కృతి మరుగున పడిపోతోంది. ఈ ప్రత్యేకత అణగదొక్కబడటం మేము గ్రహించాము, అనుభవిస్తున్నాం. అందుచేత యీ ప్రాంత భాషసాహిత్యం, కళలు,వినోద ప్రదర్శనల ప్రత్యేకతలు కాపాడుకోవడానికి యీ లిటరేచర్ ఫెస్టివల్.

**యిందులోని శీర్షికలు:** 1. చరిత్ర, వనరులు, మీడియ సాహిత్యం, సంస్కృతి . 2. యీ ప్రాంతం నవల కథ, తెలుగు సాహిత్యానికి యెమిచ్చింది, యేమి రుణపడి వుంది 3. కవిత్వ ప్రస్తానంలో కళింగాంధ్ర ప్రమేయం 4. కవిత్వసాహిత్య సాంస్కృతిక రంగాల సద్విమర్శ. 5. వినోద, విజ్ఞాన ప్రదర్శన కళల ప్రత్యేకత, అన్న అంశాలపై నిపుణుల సంక్షింప్త పరిచయ వాక్యాలు, సభికుల స్పందన వుంటుంది. ఈ సమావేశంలో డాక్టర్ మాటూరి శ్రీనివాస్, దుప్పల రవికుమార్, బండి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవ రాట

### – మహోత్సవ రాటవేసిన బుడుమూరి

**ఆరిలోవ, మార్చి 19, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 9వ వార్డు పరిధి సంజీవ్ నగర్ కాలనీ లో గల రామాలయం వద్ద శ్రీ సీతారామ కళ్యాణమహోత్సవ పందిరి రాటను గ్రామ కమిటి ఆధ్వర్యంలో గురువారం వేశారు. ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా 9వ వార్డు టిడిపి ఇంచార్జి బుడుమూరి గోవింద్ పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన అనంతరం ఆయన చేతుల మీదుగా కళ్యాణ మహోత్సవ రాట ను వేశారు. ఈకార్యక్రమంలో 9వ వార్డు సీనియర్ నాయుకులు గడ్డవలస వెంకటరావు, నల్లాఈశ్వరరావు, గ్రామ అద్యక్షులు మద్దెల కళ్యాణ్,బట్టాన రాంబాబు కోనఫకీరు, నల్లా పెద్ద, మహిళా ఆద్యక్షురాలు బుడుమూరి భూలక్ష్మి, మహిళలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.






# ఉగాది వేడుకలలో ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం మార్చి19 మేజర్‌న్యూస్** :ఉగాది నూతన శ్రీ పరాభవ నామ సంవత్సరంలో ప్రజల సంక్షేమం, సమగ్ర అభ్యున్నతికి కృషి చేయాలని శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్ ఆకాంక్షించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది వేడుకలు స్థానిక డా. బి.ఆర్. అంబేద్కర్ కళావేదికలో గురువారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గొండు శంకర్ జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పంచాంగశ్రవణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ, శ్రీ పరాభవ నామ సంవత్సరంలో ప్రజలు ఆయురారోగ్యాలతో, అభివృద్ధి ఫలాలను అందుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తామని తెలిపారు. అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా సమగ్ర అభ్యున్నతికి సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. ఉగాది పచ్చడిలోని ఆరు రుచుల్లా జీవితం కూడా సుఖదుఃఖాలతో నిండివుంటుందని, సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికారులు సాంప్రదాయ వస్త్రధారణలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మంగళ వాయిద్యాల నడుమ జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. వేద పండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించగా, వారిని దుశ్శాలువలతో సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాలుశివ శ్రీ నృత్య కళానికేతన్‌కు చెందిన శ్రీకాంత్ రఘుపాత్రుని బృందం ప్రదర్శించిన కూచిపూడి, కోలాటం, ఏకపాత్రాభినయం నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కవి సమ్మేళనంప్రఖ్యాత కవులు ఆలపించిన కవితలు సభను రంజింపజేశాయి. దైవజ్ఞ ధర్మపురి గౌరీ శంకర్ శాస్త్రి పంచాంగ శ్రవణం చేసి, ఈ ఏడాది రాశి ఫలితాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కలెక్టర్ , జిల్లా రెవెన్యూ అధికారి , జిల్లా విద్యాశాఖాధికారి , ఉద్యానవన శాఖ అధికారులు, పర్యాటక శాఖ అధికారులు, ఇతర విభాగాల అధికారులు, కవులు, కళాభిమానులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి నిదర్శనం...

**- పండుగల సందర్భంగా పేదలకు అండ- ఉగాది, రంజాన్ సందర్భంగా సేవా స్ఫూర్తి చాటిన ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్- సామరస్యానికి నిదర్శనంగా జామియా మసీదులో తోఫాల పంపిణీ -ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ సూర శ్రీనివాసరావు**



**శ్రీకాకుళం, మార్చి 19, మేజర్‌న్యూస్:**శ్రీకాకుళం నగరంలో ఉగాది మరియు రంజాన్ పండుగలను పురస్కరించుకొని ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం ఉదయం జామియా మసీదులో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాగా చీర, పంచే, టవలు లను సుమారు 200 మందికి పంపిణీ చేస్తూ, అన్ని మతాల పండుగలను సమానంగా గౌరవించడం తమ ట్రస్ట్ ముఖ్య లక్ష్యమని ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మసీదు నిర్వాహకులు, ట్రస్ట్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఉగాది కొత్త ఆరంభాలకు ప్రతీక కాగా, రంజాన్ ఆత్మశుద్ధి, దానం, నియమ నిష్ఠలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఈ రెండు పండుగలు మనుషుల మధ్య ప్రేమ, సహనం, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తాయని ఆయన అన్నారు. మత భేదాలు లేకుండా అందరూ ఒకరికొకరు అండగా నిలవడం సమాజానికి ఎంతో అవసరమని సూచించారు. అలాగే, పండుగల సమయంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను ఆదుకోవడం ప్రతి సామాజిక బాధ్యత గల వ్యక్తి కర్తవ్యం అని ఆయన స్పష్టం చేశారు. రంజాన్ తోఫాల ద్వారా అవసరమైన కుటుంబాలకు చిన్న సహాయం అందించడం ద్వారా వారు కూడా పండుగను ఆనందంగా జరుపుకోవాలని తమ ఉద్దేశమని తెలిపారు. ఉగాది, రంజాన్ వంటి పర్వదినాలు మనలో సేవా భావాన్ని పెంచాలని ఆయన ఆకాంక్షించారు. మసీదు ప్రతినిధులు మాట్లాడుతూ, రెండు ముఖ్య పండుగలను ఒకే వేదికపై గుర్తిస్తూ సేవా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ట్రస్ట్ చేపడుతున్న కార్యక్రమాలు మత సామరస్యాన్ని బలోపేతం చేస్తున్నాయని, సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు.

# పోలీస్ తక్షణ సహాయానికి శక్తి యాప్...



**శ్రీకాకుళం, మార్చి 19, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస సర్కిల్ శక్తి టీం2 ఇన్చార్జి, హెడ్ కానిస్టేబుల్ తమ్మినేని అమ్మాజీ, హెచ్సీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం ఆమదాలవలస జ్యోతిరావు పూలే ఎస్సీ ఎస్టీ బాలికల వసతి గృహంలో శక్తియాప్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు యాప్ ఉపయోగాలు తెలియజేస్తూ, మహిళా బాలిక సంరక్షణకు శక్తి యాప్ ప్రభుత్వం రూపొందించిందని, ఆపద సమయంలో తక్షణ పోలీస్ సహాయమందుతుందని వివరించారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మత్తు పదార్థాలు వినియోగం, రవాణాకు పాల్పడితే పోలీసు చర్యలు చట్టాల గురించి తెలియజేశారు. ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాలు ట్రాఫిక్ చట్టాలు, శక్తి యాప్ టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి వివరించారు. అన్ని రకాల పోలీస్ సహాయానికి శక్తి యాప్ ఉపయోగించవచ్చును విద్యార్థులకు తెలియజేశారు. శక్తి యాప్ లోని టోల్ ఫ్రీ నెంబర్ల వివరాలు విద్యార్థులకు తెలియజేసి వాటి ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో వసతి గృహ వార్డెన్,

# రూ.4 కోట్లతో అరసవల్లి ఇంద్ర పుష్కరిని అభివృద్ధి..



**నిమ్మాడ, మార్చి 19, మేజర్‌న్యూస్:**అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఇంద్ర పుష్కరిని ఆధునీకరణ పనులు ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో ఈ పనులకు రూ. 4 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నెల 21 ఇంద్ర పుష్కరిని ఆధునీకరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ఇంద్ర పుష్కరిని అభివృద్ధికి గత ప్రభుత్వం నిధులు ఇస్తామని చెప్పినప్పటికీ సకాలంలో విడుదల కాకపోవడంతో పనులు చేపట్టలేదు. చుట్టూ ఉన్న మెట్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇంద్ర పుష్కరినికి నీరు అందించే ప్రధాన కాలువలు మూతపడ్డాయి. ఈ పనులన్నింటిని చేపట్టకపోవడం వల్ల అంతర్భాగంలో మట్టి పూడిపోయింది. ఈ పనులన్నింటినీ ఇప్పుడు చేపట్టనున్నారు. ఇప్పటికే శంకుస్థాపనకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం నిమ్మాడ మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఈవో కె.ఎన్.వి.డి.వి. ప్రసాద్, సిబ్బంది మంత్రిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.

# ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ వీక్షించిన ఎంపీ కలిశెట్టి, ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్ జనసేన ఇన్చార్జ్ విశ్వక్సేన్



**రణస్థలం, మార్చి 19, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం, జె ఆర్ పురం మండల కేంద్రంలో ఉగాది పర్వదినాన్న విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు , ఎచ్చెర్ల నియోజకవర్గం శాసనసభ్యులు నడికుదుటి ఈశ్వరరావు , ఎచ్చెర్ల నియోజకవర్గం జనసేన ఇన్చార్జ్ డా. విశ్వక్సేన్ ముగ్గురు ప్రతినిధులు కలిసి ఎన్డిఏ కూటమి నాయకత్వం, అభిమాన ప్రేక్షక సంఘాలతో కలిసి శ్రీ జె.ఆర్.పురం హెడ్ క్వార్టర్ లో ప్రముఖ సినీ నటులు, జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ నటించిన “ఉస్తాద్ భగత్ సింగ్” మూవీని వీక్షించారు. ఈ సందర్భంగా గౌరవ ఎంపీ మాట్లాడుతూ ఉస్తాద్ భగత్ సింగ్ మూవీని ఒక పవర్ఫుల్ మాస్ ఎంటర్టైనర్ గా అభివర్ణిస్తూ, నటుడిగా పవన్ కళ్యాణ్ ఎనర్జీ, స్టైల్, అలాగే డైరెక్టర్ హరీష్ శంకర్ టేకింగ్ ముఖ్యంగా సినిమాలోని సామాజిక అంశాలను స్పృటిస్తూ, మన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆలోచనలకు దగ్గరగా ఉంటూ సినిమా చాలా బాగుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.




## శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



**గరుగుబిల్లి, మార్చి 19 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ఉగాది పర్వదినము పురస్కరించుకుని గురువారం ప్రత్యేక పూజ కార్యక్ర మాలను నిర్వహించారు. ఈసంద ర్భంగా ఉదయం సుప్రభాతసేవ, కాకడహారతి తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం కార్యక్రమంకు అనుమతించారు. ఈ సందర్భంగా గరుగుబిల్లి, పెద్దూరు, రావుపల్లి, గొట్టివలస తదితర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీషిరిడి సాయి బాబాకు అభిషేకములు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఉగాది పర్వదిన సందర్భంగా భక్తులకు ఉగాది పచ్చడి ప్రసాదమును పంపిణీ చేశారు.

## ఘనంగా శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు

- తెలుగు సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా "శ్రీ పరాభవ నామ సంవత్సర "ఉగాది" వేడుకలు

- అన్ని రంగాల్లో జిల్లాని ప్రగతి బాటలో తీసుకెళ్లేందుకు కృషి : జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి



**పార్వతీపురం, మార్చి 19 (మేజర్ న్యూస్) :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని మన్యం కళావేదికలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాయింట్ కలెక్టర్ సి. యస్వంత్ కుమార్ రెడ్డి, పార్వతీపురం సబ్ కలెక్టర్ వైశాలి, జిల్లా రెవెన్యూ అధికారి హేమలతలతో కలిసి ఆయన వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ కు వేద పండితులు పూర్ణకుంభంతో, వేద మంత్రోచ్ఛారణల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం కళావేదిక ఆవరణలో వేసిన ఆకర్షణీయమైన రంగవల్లులను కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి వేడుకలను అధికారికంగా ప్రారంభించారు. ప్రముఖ పంచాంగకర్త దార్లపూడి లక్ష్మీ నరసింహారావు శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగ శ్రవణం గావించారు. ఈ ఏడాది దేశ, రాష్ట్ర పరిస్థితులతో పాటు రాశి ఫలాలు, వర్షపాతం, వ్యవసాయం మరియు వివిధ రంగాల్లో రానున్న మార్పులను ఆయన సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ క్షమించే సంవత్సరం ఇది. ప్రతి ఒక్కరి జీవితంలో చెడు ఈ సందర్భంగా సంప్రదాయ 'ఉగాది పచ్చడి'లోని షడ్రుచుల ప్రాముఖ్యతను వివరించారు. నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. పంచాంగంలో సూచించిన విధంగా సమృద్ధిగా వర్షాలు కురిసి, వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. తెలుగు సంస్కృతిని ప్రతిబింబించే ఇలాంటి వేడుకలు జరుపుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమం అతిథులకు మరియు భక్తులకు ఉగాది పచ్చడి, ప్రసాదాలను పంపిణీ చేశారు.

ఈ వేడుకల్లో పాల్గొన్న పురుషులకు కండువా, మహిళలకు జాకెట్ పీస్, పసుపు కుంకుమతో సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న పండితులకు, కవులకు నగదు, దుశాలువా, ప్రశంసా పత్రతో సత్కరించారు. కార్యాక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. ఎస్ మన్మధరావు, ప్రత్యేక ఉప కలెక్టర్ దిలీప్ చక్రవర్తి, జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె బాల మాన్ సింగ్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, జిల్లా అధికారులు, కళాకారులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలందరి జీవితాల్లో సుఖఃసంతోషాలు నింపాలి

ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు : కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర్ రెడ్డి



**పార్వతీపురం, మార్చి 19 (మేజర్ న్యూస్) :** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు, ముఖ్యంగా ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర్ రెడ్డి హృదయపూర్వక శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేస్తూ, క్రమశిక్షణ, దానగుణం, భక్తికి రంజాన్ పండుగ ప్రతీక అని అన్నారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టి, క్రమశిక్షణతో కూడిన జీవనంసాగించడంఅభినందనీయమన్నారు. జిల్లాలోని ప్రజలందరూ కులమతాలకు అతీతంగా, సోదరభావంతో ఈ పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. నిరుపేదలకు సాయం చేయడం ద్వారా మానవత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు. పవిత్ర రంజాన్ పండుగ జిల్లా ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు, సంతోషాలను నింపాలని ఆయన కోరుకున్నారు.

## శంబర పోలమాంబ ఆలయంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

- ఉగాది పర్వదినాన చదురు గుడిలో పంచాంగ శ్రవణం - భక్తులకు పంచాంగం, ప్రసాదాల అందజేసిన దేవదాయ శాఖ





**మక్కువ, మార్చి 19 (మేజర్ న్యూస్) :** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర గిరిజన జాతరగా గుర్తింపు పొందిన శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి చదురు గుడిలో గురువారం నాడు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీ పోలమాంబ అమ్మవారి సన్నిధిలో శ్రీ పరాభ నామ సంవత్సరం ఉగాది పర్వదినం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం విశేషం. అనంతరం శ్రీ "పరాభవ" నామ సంవత్సరం, తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినం సందర్భంగా ప్రముఖ పండితులు, సాలూరు పట్టణ వాస్తవ్యులు, బ్రహ్మశ్రీ బంకుపల్లి లక్ష్మీనారాయణ శర్మచే పంచాంగ శ్రవణం ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీ పరాభవ నామ సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటారు. పాడిపంటలతో సుభిక్షంగా ఉంటారని ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ బంకుపల్లి లక్ష్మీనారాయణ శర్మ పంచాంగ శ్రవణంలో భాగంగా వివరించారు. ప్రతి వ్యక్తి ధర్మాన్ని తప్పితే, ఈ పరాభవ నామ సంవత్సరంలో భంగపాటు తప్పదని సూచించారు. దైవ నామస్మరణతో శ్రీ పరాభవ నామ సంవత్సరంలో విజయాలు తమ సొంతం చేసుకోవచ్చని ఆయన ఈ సందర్భంగా చూపించారు.

పంచాంగ శ్రవణం అనంతరం విద్యార్థిని విద్యార్థులకు పుస్తకములు పెన్నులు పంపిణీ చేయడమైనది. పంచాంగ శ్రవణం కార్యక్రమానికి హాజరైన భక్తులకు ఉగాది పచ్చడి, శ్రీ పోలమాంబ అమ్మవారి ప్రసాదం, పంచాంగములు భక్తులకు ఉచితముగా ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ నైదాన చిన తిరుపతి సర్పంచ్ వేదుర్ల సింహాచలమమ్మ, తీళ్ల పోలి నాయుడు, అల్లు వెంకటరమణ, పూడి దాలి నాయుడు, గంజి కాశీనాయుడు, వసంతల భాస్కరరావు, రివున్నాయులు అఖ్యాన నర్సింగరావు గిరడ శ్రీనివాసరావు, భక్తులు సేవకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది మార్కొండ మురళి నాయుడు కార్యక్రమానికి భక్తులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా తగు ఏర్పాట్లు చేపట్టారు.

## సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక ఉగాది పండుగ

**చొక్కాపు శ్రీనివాసరావు, గుంట్రెడ్డి రాంబాబు,సత్యనారాయణ మాస్టారు, గుంట్రెడ్డి సురేష్ కుమార్**



**గరుగుబిల్లి, మార్చి 19 (మేజర్ న్యూస్) :** సంస్కృతి సాంప్రదాయా లకు ప్రతీక అయిన ఉగాది పండుగ రోజున మండల పరిధిలోని రావి వలస గ్రామంలో గురువారం గుంట్రెడ్డి ,చొక్కాపు, మర్రాపు తదితర కుటుంబాలకు చెందిన వారు సాంప్రదాయ దుస్తులతో అందరూ ఒకదగ్గర కలుసుకుని ఒకరికొకరు ఉగాది శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు. ప్రతి సంవ త్సరం రావివలస గ్రామంలో ఉగాది పండుగ రోజున సాంప్రదాయ దుస్తు లతో అందరూ ప్రధాన వీధిలోని వై జంక్షన్ లో కలుసుకుని ఒకరికొకరు ఉగాది శుభాకాంక్షలు తెలియ చేసు కున్నారు. ఉగాది పండుగ తెలుగు వారి సంస్కృతి సాంప్రదాయాలకు అద్దము పడుతూ ఇంటింటా ఆనందాన్ని పంచుకుంటూ వచ్చిన ఈకొత్త ఏడాదిలో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని గుంట్రెడ్డి సత్యనారాయణ, చొక్కాపు శ్రీనివాసరావు,చొక్కాపు తిరుపతిరావు,గుంట్రెడ్డి శంకర్రావు, గుండ్రెడ్డి రాంబాబు ,గుంట్రెడ్డి సురేష్ కుమార్, మర్రాపు వెంకటనాయుడు, తదితరులు పేర్కొన్నారు.

# కొత్తవలస మండలంలో ఘనంగా ఉగాది వేడుకలు



**కొత్తవలస. మార్చి 19 (మేజర్ న్యూస్) :** మండలంలోని పలు గ్రామాలలో శ్రీ హరాభనామ నూతన సంవత్సర ఉగాది వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.దేవాలయాలలో నూతన ఏడాదిలో శుభాలను చేకూర్చాలని కోరుతూ భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయంలో షడ్రుచులతో కూడిన మామిడి పచ్చడి రుచిలను భక్తులు ఆరగించే విధంగా ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.గ్రామాల్లో ఉన్న రామాలయాల్లో కూడా ఉగాది విశిష్టతతో పాటు పంచాంగ శ్రవణాన్ని ఆలయ పురోహితులు నిర్వహించగా ఆయా గ్రామాల పెద్దలు హాజరై తెలుగు సంవత్సరాదిలో భవిష్యవాణి పురోహితులను అడిగి తెలుసుకున్నారు. ఉగాది పర్వదినాన మండలంలోని కొత్త సుంకరపాలెం రామాలయంలో గ్రామ పెద్దలు సహకారంతో పంచాంగ శ్రవణాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పి.సూర్యనారాయణ. పి.వెంకట సత్యనారాయణ (శ్రీను) పి.ఎస్.ఎన్. పాత్రుడు, ఎల్.సోములు కొండ.కర్రి వరహాలు. ఎల్ వెంకటరమణ. మరియు గ్రామ ప్రజలు పాత సంకరపాలెం గ్రామంలో శ్రీ సిద్ధి వినాయక యువజన సేవా సంఘం సభ్యులకు సంఘం అధ్యక్షులు లంక ఈశ్వర్ రావు ఆధ్వర్యంలో ఉగాది పర్వదినం పురష్కరించుకుని స్వీట్లును పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు పెదిరెడ్ల సూరిబాబు (ప్రెస్) బెహరా విష్ణు తదితరులు పాల్గొన్నారు.



# ఆకట్టుకున్న బాల నాగమ్మ బుర్ర కథ



**తెర్లాం, మార్చి 19 (మేజర్ న్యూస్) :** కాగా శీ పైడితల్లి అమ్మవారి ఆలయ ప్రాంగణము లో ఉగాది పర్వదినాన గురువారం రాత్రి ఏర్పాటు చేసిన బాల నాగమ్మ బుర్రకథ ఆహుతులను అలరించిశీది. హాస్య బ్రహ్మ మరిపి శ్రీనివాస రావు పలు రకాల చలోక్తులు ప్రేక్షకులను అలరించాయి. వచనం వినసొంపుగా వాణి కుమారి అందించారు. అలాగే మధ్య పాట పాడిన ప్రసాద్ స్వామి తారాస్థాయిలో ఆలాపన అందర్నీ ఆకట్టుకుంది. కదానుసారం కథను వినిపించి మధ్య మధ్యలో ఇద్దరు అమ్మాయిలు చేసిన జాన పద నృత్యాలు యువతను ఉర్రూత లూ గుంచారు. అందుకు సహకరించిన వాయిద్య కారులు అందించిన సంగీతం ప్రేక్షకులను రంజింప చేశారు.

# ఉపాధి కల్పనే ధ్యేయంగా.. యువగళం హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

## – ఉగాది కానుకగా విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ – హర్షం వ్యక్తం చేసిన ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు

**భోగాపురం, మార్చి 19 (మేజర్ న్యూస్) :** నిరుద్యోగ యువతకి ఉపాధి కల్పనే ధ్యేయంగా ఉగాది కానుకగా జాబ్ క్యాలెండర్ ప్రవేశపెట్టడం హర్షించదగ్గ విషయమని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రతో బంగార్రాజు హర్షం వ్యక్తం చేశారు. గురువారం భోగాపురం మండలం పోలిపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏదైతే మంత్రి నారా లోకేష్ యువగళంలో హామీ ఇచ్చారో దానిని నిలబెట్టుకున్న మంచి నేతగా యువత హృదయాల్లో నిలిచిపోతారని గుర్తు చేశారు. యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇప్పటికే 20 నెలల్లోనే 6,28,347 ఉద్యోగాలను యువతకు అందించడం జరిగిందని, వీటితో పాటు రూ.23 లక్షల కోట్ల పెట్టుబడితో 25 లక్షల ఉద్యోగ అవకాశాలు సృష్టించే కంపెనీలతో కూటమి ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సరం కానుకగా భారీగా ఉద్యోగ కల్పనకు శ్రీకారం చుట్టిందని, ఈ విధంగా కేవలం 20 నెలల్లోనే 6,28,347 ఉద్యోగాలను యువతకు అందించడం జరిగిందన్నారు. జగన్ పాలనలో విడుదల చేసిన ఎన్సీఆర్బీ నివేదిక ప్రకారం రాష్ట్రంలో



ఉపాధి లేక 4,100 మంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యార్థి, యువతకు అన్ని విధాల అండగా నిలిచారన్నారు.

# తప్పేటగుళ్ల కళాకారుడు నీలబోను సత్యంకు ఉగాది పురస్కారం



**బాడంగి, మార్చి 19 (మేజర్ న్యూస్) :** మండలంలోని జికెఆర్‌పురాం గ్రామానికి చెందిన ప్రముఖ తపేటగుళ్ల జానపద కళాకారుడు నీలబోను సత్యంకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక ఉగాది పురస్కారాన్ని ప్రకటించింది. ఈ పురస్కారాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా సత్యం అందుకున్నారు. తపేటగుళ్ల ప్రదర్శనలో అపూర్వ నైపుణ్యం కనబరిచిన సత్యం, దశాబ్దాలుగా ఈ సాంప్రదాయ జానపద కళకు సేవలందిస్తూ దేశ, విదేశాల్లో అనేక వేదికలపై ప్రదర్శనలు ఇచ్చి విశేష గుర్తింపు పొందారు. గ్రామీణ కళారూపాల పరిరక్షణ, ప్రోత్సాహంలో ఆయన చేసిన కృషి విశేషమని కళా వర్గాలు ప్రశంసిస్తున్నాయి. ఇక ప్రముఖ సినీ నటుడు రామ్ చరణ్ నటించిన 'రంగస్థలం' చిత్రంలో కూడా సత్యం తన ప్రతిభను చాటుకోవడం ద్వారా మరింత ప్రజాదరణ పొందారు. సాంప్రదాయ కళల అభివృద్ధికి ఆయన అందించిన సేవలను గుర్తించిన ప్రభుత్వం ఉగాది సందర్భంగా ఈ పురస్కారంతో సత్కరించడం పట్ల స్థానికులు, ప్రజాప్రతినిధులు, కళాకారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్యంకు సహకరించిన సహకళాకారులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్

## – ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత
## – ప్రత్యేక అధికారి రాంసుందర్ రెడ్డి



**విజయనగరం (మేజర్ న్యూస్) :** విజయనగరం నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. నగర ప్రజలకు మౌలిక సదుపాయాలు, కనీస అవసరాలను సంపూర్ణంగా కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ప్రత్యేకంగా త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాల సంరక్షణ వంటి అత్యవసర సేవలు నిరంతరాయంగా కొనసాగించేలా చర్యలు తీసుకుంటామని, వాటిని మరింత మెరుగుపరిచే దిశగా కార్యాచరణ చేపడతామని స్పష్టం చేశారు. నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా కృషి చేయాలని ప్రత్యేక అధికారి సూచించారు.

# వైభవంగా నూకాలమ్మ తల్లి పండగ





**రామభద్రపురం (మేజర్ న్యూస్) :** మండల పరిధిలో బూసాయవలస గ్రామంలో వెలిసిన శ్రీ నూకాలమ్మతల్లి పండుగ అతి వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా కొత్త సంవత్సరం ఉగాది రోజున ఈ పండుగ నిర్వహిస్తారు. ఉదయం 6 గంటల నుండి అమ్మవారికి పసుపు కుంకుమ చీర జాకెట్ అమ్మా వారి సమర్పించిమొక్కులు తీర్చుకుంటారుఅమ్మ కోరిన కోర్కులు తీర్చే కల్పవల్లిగా నూకాలమ్మ తల్లిని గ్రామ ప్రజలు కొలుస్తారు అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదే రోజు రాత్రికి సంస్కృతి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా పంచాంగ శ్రవణం



**భోగాపురం, మార్చి 19 (మేజర్ న్యూస్) :** తెలుగు సంవత్సరాది పండుగ ఉగాదిని పురస్కరించుకొని భోగాపురం మండలం సవరవిల్లి పంచాయతీలో వేడుకలు నిర్వహించారు. వైకాపా మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పాడ సూర్యనారాయణరెడ్డితో పాటు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రతియేటా సాంప్రదాయబద్ధంగా నిర్వహించనున్న ఉగాది వేడుకల్లో ముందుగా వేద పండితులు సుబ్బారావు శాస్త్రి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి అనంతరం రావి చెట్టు వద్ద జరిగిన పంచాంగ శ్రవణం ఆద్యంతం ఆకట్టుకుంది. శ్రీ పరాభవ నామ సంవత్సరఉగాది ప్రజలందరికీ మేలు చేకూరాలని, ప్రధానంగా రైతు బాగుంటే ఈ దేశం బాగుపడుతుందని, సమృద్ధిగా పంటలు పండి ఈ దేశం సుభిక్షంగా ఉండాలని ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి ఆకాంక్షించారు.

# ముస్లిం సోదరలకు తోపా పంపిణీ



**రామభద్రపురం మేజర్ న్యూస్ :** పంచాయతీలో 60 మంది ముస్లిం సోదరులకు బేబీ నాయన నిధులతో రంజాన్ సోఫా ను తేదాపా రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేశారు ముస్లిం సోదరులంతా రంజాన్ పండగ ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు తోఫా అందించిన ఎమ్మెల్యే బేబీ నాయనకు ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వసంతల సన్యాసి నాయుడు ఎం.కృష్ణ రామనాయుడు పాల్గొన్నారు.

# ఉగాది రోజున శ్రీరామ నవమి ఉత్సావ పనులు ప్రారంభం





**లక్కవరపు కోట, మార్చి 19 (మేజర్ న్యూస్) :** మండలంలో గురు వారం ఉగాది పార్వదినం సందర్భంగా పలు గ్రామాలలో గల రామాలయాల వద్ద శ్రీ రామ నవమి ఉత్సవాలలో భాగంగా నిర్వహించే సీతారాముల కళ్యాణం కీ సంబందించిన పెళ్లి రాటలు వేయడం ద్వారా శ్రీ రామ నవమి ఉత్సవాలు ( 9 రోజులు )26 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది ఆయా గ్రామాలలో గల రామ భక్తులు గ్రామస్థులకు తెలియజేసారు ఎల్ కోట మేజర్ పంచాయతీ లో గల సంగం వీధిలో గల రామాలయం వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యంలో శ్రీ నాదు పెదబాబు కుటుంబ సభ్యులు గ్రామస్తులు పెళ్లి రాట వేశారు అలాగే రంగ రాయ పురం గ్రామంలో రాము పంతులు ఆధ్వర్యంలో పెళ్లి రాట వేశారు అలాగే ఖాశాపేట గ్రామంలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కుటుంబ సభ్యులు ఈ పెళ్లి రాట కార్యక్రమంలో పాల్గొన్నారు అందరికి ఇష్టం అయినా భగవంతుడు శ్రీ రాముడు అలాగే అందరికి కనువిందు చేసే కళ్యాణం సీతారాముల కళ్యాణం కనుక దేశం లో ప్రతి గ్రామంలో ఈ శ్రీరామ నవమి ఉత్సవాలు వైభవంగా ప్రతి ఏటా నిర్వహించడం జరుగుతుంది దేశ రాజధానికి దగ్గరలోని అయోధ్యలో మన రాష్ట్రము లోని ఒంటి మిట్ట రామాలయంలో తెలంగాణ రాష్ట్రంలో గల భద్రాచలంలో శ్రీ రామ నవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరగ నున్నాయి ఈ వేడుకల కోసం రామ భక్తులు ఎంతో భక్తితో ఎదురు చూస్తూ వుంటారు.

# దళాయివలసలో శ్రీరామ మాలధారణ దీక్ష



**గరుగుబిల్లి, మార్చి 19 (మేజర్ న్యూస్) :** సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని దళాయివలస గ్రామంలో గురు వారం గులిపల్లి చినతిరుపతిరావు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలువురు భక్తులు రామమందిరం వద్ద శ్రీరామమాలాధారణ దీక్ష చేపట్టారు.వసంత నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఉగాది పర్వదినము నుండి శ్రీరామ నవమి వరకు తొమ్మిది రోజులు శ్రీరామ మాలాధారణ దీక్ష చేపట్టడం జరుగు తుందని గులిపల్లి చినతిరుపతి రావు తెలిపారు.ప్రతిరోజు భజనలు, సామూహిక హారతి, సత్సంగము, నగర సంకీర్తన, శ్రీరామ జయరామ విజయ మహామంత్ర జపం, హను మాన్ చాలీసా తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# ఉగాది పురస్కారం అందుకున్న గౌరినాయుడు




**లక్క వరపు కోట మార్చి 19 (మేజర్ న్యూస్) :** యువ సాహితీవేత్త, రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ ఉపాధ్యక్షుడు, సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ రాష్ట్ర కన్వీనర్, గ్రంథాలయ సేవా సంస్థ కన్వీనర్, కిత్తన్నపేట యువకవి డాక్టర్ కిలారి గౌరీ నాయుడు ఉగాది సాహితీ ఉత్సవాల్లో ఉగాది పురస్కారం అందుకున్నారు. గౌరి నాయుడు చర వాణి లో విలేకరులకుఈ విషయం తెలిపారు చైతన్య సారస్వత పరిషత్ మరియు కోనసీమ జిల్లా రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలో నిర్వహించిన ఉగాది సాహితీ ఉత్సవాల్లో కిమ్స్ మెడికల్ కళాశాల ఉపాధ్యక్షులు మోహన్ రాజు, గురజాడ సేవా సమితి అధ్యక్షుడు అరిగెల బలరామమూర్తి, అమలాపురం శాసనసభ్యులు ఆనందరావు, జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్,తెలుగు అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరసింహమూర్తి, శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణ, శ్రీనాథ మహాకవి వంశీయులు కావూరి శ్రీనివాస్ వర్మ,కోనసీమ జిల్లా రచయితల సంఘం కార్యవర్గ సభ్యులు తదితరులు గౌరీ నాయుడుకి ఉగాది సాహితీ పురస్కారంతో ఘనంగా సన్మానించి సత్కరించారు అని, తెలుగు భాషా పరిరక్షణకు, సంప్రదాయాల అభివృద్ధికి, సంస్కృతి వికాసానికి, సృజనాత్మక సాహిత్య రచనల ద్వారా మూడు దశాబ్దాలుగా తాను చేస్తున్న చైతన్యవంతమైన సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం అందజేసినట్లు కార్యక్రమ కన్వీనర్ సత్యనారాయణ తెలియజేశారు. అవార్డు గ్రహీత గౌరీనాయుడు మాట్లాడుతూ కవులు సామాజిక చైతన్యంతో, అభ్యుదయ భావాలతో సమాజం పట్ల బాధ్యత కలిగి రచనలు చేయాలని సూచించారు.

పరాభవ ఉగాది నామ సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, మనిషిలో ఉన్న అహంకారం, గర్వం స్వార్థం. పరాభవం పాలు కావడానికి పరాభవ నామ సంవత్సరం సూచిస్తుందని తద్వారా వినయంతో, నిజాయితీగా, ధర్మబద్ధంగా కష్టపడే వారికి అద్భుతమైన విజయాలు సొంతం చేసుకుంటారని పరాభవ నామ సంవత్సర అంతరార్థాన్ని వివరించారు. సాహిత్య, సంగీత, సాంస్కృతిక, కళా రంగాలలో సమాజం పట్ల బాధ్యత కలిగి సేవలను అందిస్తున్న డాక్టర్ గౌరీ నాయుడు సాహిత్య రంగంలో సృష్టిస్తున్న ప్రభంజనానికి సాహిత్యకారులు, సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ ప్రతినిధులు, సహృదయ మిత్రమండలి కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు. అవార్డుకు ఎంపిక చేసిన కమిటీ సభ్యులకు, న్యాయ నిర్ణేతలకు గౌరీ నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ అవార్డు నాపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు.

# దళితులు, గిరిజనులకు అండగా 'సిటిజన్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ'



**నెల్లిమర్ల, మార్చి 19, మేజర్ న్యూస్ :** దళిత, గిరిజన సామాజిక వర్గాలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టడానికి, బాధితులకు చట్టపరమైన భరోసా కల్పించడానికి సిటిజన్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. చిట్టిబాబు స్పష్టం చేశారు. గురువారం నెల్లిమర్ల మండలంలోని మొయిద జంక్షన్ వద్ద నిర్వహించిన సమావేశంలో నూతన మండల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ ప్రాముఖ్యతను, బాధ్యతలను ఆయన వివరించారు. అట్రాసిటీ చట్టం 17(4) ప్రకారం దళితుల రక్షణ కోసం ఈ సి.వి.ఎం.సి మండల కమిటీలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయపరమైన సలహాలు అందించడం, ప్రభుత్వం నుండి అందాల్సిన పరిహారం సకాలంలో అందేలా చూడటం ఈ కమిటీ ప్రధాన ఉద్దేశమన్నారు. బాధితుల తరపున కోర్టులో కేసులు వేయడం దగ్గర నుండి, తుది తీర్పు వచ్చే వరకు ప్రతి దశలోనూ కమిటీ పర్యవేక్షిస్తూ బాధితులకు అండగా ఉంటుందని వెల్లడించారు. ఈ సమావేశంలో నెల్లిమర్ల మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా టి.నరసయ్య, కో-కన్వీనర్గా రాయి ఈశ్వరరావును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎస్ యు ప్రధాన కార్యదర్శి రాజు, చిన్నారావు, రాయి ఈశ్వరరావుతో పాటు జైభీం రావు భారత్ పార్టీ నాయకులు టొంపల నరసయ్య, కనిగిరి శ్రీనివాసరావు, పోలయ్య, అచ్చియ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పర్వదినం.. 'బంగార'మవ్వాలి అనుదినం





**భోగాపురం, మార్చి 19, మేజర్ న్యూస్ :** ఉగాది పర్వదినం నుంచి ప్రతి ఒక్కరి జీవితలో కొత్త ఆశలు, ఆనందాలు నింపాలని, ఈ కొత్త సంవత్సరం అందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం, సుఖసంతోషాలు కలగాలని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ నెల్లిమర్ల నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి కర్రోతు బంగార్రాజు ఆకాంక్షించారు. భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలోని ఆయన స్వగృహంలో నియోజకవర్గ తెదేపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని, పేద, బడుగు, బలహీన వర్గాల వారి క్షేమాభివృద్ధికి అహర్నిశలు పాటుపడాలని వారంతా కోరారు. ఈ కార్యక్రమంలో విజయనగరం పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి నీలాపు అప్పలరామిరెడ్డి, కవులవాడ ఎంపీటీసీ ప్రతినిధి కోరాడ తాతారావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు రౌతు రామకృష్ణ, రాజాపులోవ ఎంపిటిసి కిలారి రాము, మండల తెలుగు యువత అధ్యక్షులు మౌళి వర్మ, బైరెడ్డి శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా ఉగాది వేడుకలు



**గరుగుబిల్లి, మార్చి 19 (మేజర్ న్యూస్) :** ఉత్తరాంధ్రలో చిన తిరుపతి గా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వ హించారు.ఉగాది పర్వదినము సందర్భంగా శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో సుప్రభాతసేవ ,ఆరా ధన, మంగళశాసనములు తదితర పూజ కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్పలాచా ర్యులు ఆధ్వర్యంలో జరిగాయి. గురువారం ఉగాది పర్వదినము సందర్భముగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్యాత్మిక ఉపన్యాస కులు, మరియు ప్రథమశ్రేణి తెలుగు పండితులు పొందూరు సుధా కుమార్ శర్మచే పంచాంగ శ్రవణం కార్యక్రమంను నిర్వహించారు. పంచాంగ శ్రవణం కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగిందని దేవస్థానం కార్య నిర్వ హణాధికారి బండ్లమూడి శ్రీనివాస్ పేర్కొన్నారు.పంచాంగ శ్రవణం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉగాది పచ్చడిని స్వీకరించారు.

# అరకులోయలో విస్తారంగా వర్షాలు

## - చల్లబడిన పర్యాటక కేంద్రం



**అరకులోయ, మార్చి 19, మేజర్‌న్యూస్:** అరకులోయ పరిసరాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఎడతెరిపి లేకుండా ఏకధాటిగా వర్షాలు పడుతున్నాయి.గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో ప్రముఖ పర్యాటక కేంద్రం అరకులోయ చల్లబడింది.వేసవి ప్రారంభంలోనే మండిపోతున్న ఎండలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న స్థానికులు, పర్యాటకులు ఈ వర్షాల కారణంగా ఊరట చెందారు. వర్షాలు కొనసాగుతుండడంతో వేడెక్కిన అరకులోయ పరిసర వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది.దీంతో ప్రజలు ఉపశమనం పొందారు. ఈదురు గాలులు,వడగళ్లతో కూడిన భారీ వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ వర్షాలకు గ్రామాల్లోని రహదారులు బురదమయంగా తయారవ్వగా,పల్లపు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.ఈ వర్షాలు కొనసాగితే వ్యవసాయ పనులు చేపట్టేందుకు గిరిజన రైతులు సిద్ధపడుతున్నారు. మరో మూడు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలను అధికారులు కోరుతున్నారు.

# గిరిజన సేవకుడు దొన్నుదొరకు గుర్తింపు

## - డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం

**అరకులోయ, మార్చి 19, మేజర్‌న్యూస్:** ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్,తెలుగుదేశం పార్టీ అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ సియ్యారి.దొన్నుదొరకు అమెరికాకు చెందిన డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రదానం చేసింది. విశాఖపట్నంలోని పబ్లిక్ లైబ్రరీలో గురువారం చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ తో కలిసి ఈ డాక్టరేట్ ప్రదాన ప్రక్రియ జరిగింది.దొన్నుదొర గిరిజన సమాజానికి అందించిన సామాజిక సేవలకు గాను ఈ డాక్టరేట్ ను ప్రదానం చేశారు. ఉపాధ్యాయుడుగా పని చేసే సమయంలో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ తరపున దళిత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా, వినియోగదారుల సంఘం తరపున గిరిజన సమాజానికి ఆయన అందించిన సేవలను గుర్తించిన అమెరికాకు చెందిన డేస్ప్రింగ్ యూనివర్సిటీ ఈ డాక్టరేట్ ను అందజేసింది.ఈ సందర్భంగా డాక్టరేట్ ధ్రువపత్రం అందుకున్న సియ్యారి.దొన్నుదొర మాట్లాడుతూ డాక్టరేట్ అందించిన డే స్ప్రింగ్ యూనివర్సిటీ ప్రతినిధులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు. వాస్తవానికి తాను చేసింది చాలా చిన్నపాటిదని,తన జాతి జనోర్ధారణ కోసం చిన్న ఉద్యమం చేశానని చెప్పారు. సామాజిక నిర్మాణంలో తన పోరాటం చిన్నదైనా దాన్ని డే స్ప్రింగ్ యూనివర్సిటీ గుర్తించి తన సేవకు డాక్టరేట్ అందించడం అనేది నిజంగా ఈ ఆనంద క్షణాలను ఊహించుకుంటూ ఎంతో సంతోషంగా ఉందంటూ ఆయన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఓ ఆదివాసి బిడ్డగా ఆదివాసీల సమస్యల పరిష్కారంలో భాగస్వామ్యం అవ్వాలని,సమాజ పురోభివృద్ధిలో తన పాత్ర కూడా ఉండాలనే ఆలోచన సామాజిక సమస్యలపై పోరాడేలా చేసిందని ఆయన చెప్పారు.తన జాతి ఆర్థికంగా, సామాజికంగా,రాజకీయంగా సాంకేతికంగా ఇలా ఏ రంగంలో చూసిన పూర్తిగా వెనుకబాటుతనాన్ని ఎదుర్కోవడం ఒకటైతే,కటిక పేదరికం ఎదుర్కోవడం మరొకటిని ఆయన పేర్కొన్నారు.ఈ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న కుటుంబం నుంచే తాను వచ్చానన్నారు.తన తల్లిదండ్రుల ఆశీర్వాదంతో టీచర్ గా ఉద్యోగం పొందగలిగాని,టీచర్ గా ఉద్యోగం సంపాదించిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం వెళ్లాలనే తన మనసు చెబుతూ ఉండేదన్నారు. తనను కన్న ఈ గడ్డ కోసం గిరిజన జాతి పురోభివృద్ధి కోసం కొంతైనా తన భాగస్వామి ఉండాలన్న మనసు చెబుతూ ఉండేదని, అందుకే చుట్టూ ఉన్న సమాజం నీకెందుకు అని అంటున్న సరే ఆదివాసుల కోసం నా పోరాటం ఆపలేదని దొన్నుదొర



వివరించారు. గతంలో ప్రభుత్వ నిబంధనలు చాలా కఠినంగా ఉండేవని, గిరిజనుల వ్యవసాయం చేసుకునే ప్రాంతంలో కూడా వారిని వ్యవసాయం చేయనిచ్చేవారు కాదని, దీంతో తామంతా కలిసి దళిత రైతు కూలీ సంఘం ద్వారా సంఘ కార్యాదర్శి హోదాలో నిర్విరామ పోరాటం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గిరిజన రైతుల ఎక్కడ వ్యవసాయం చేసుకుంటే అక్కడే వారికి పోడుపట్టాలి ఇవ్వాలని తాము చేసిన పోరాటం ఒక పెద్ద ఉద్యమంగా సాగిందన్నారు. గిరిజనలంతా ఏకమై తాము సాగు చేసుకునే భూములకు పోడు పట్టాలు ఇవ్వాలని పెద్ద ఎత్తున తీవ్ర స్థాయిలో ఉద్యమం చేపట్టామన్నారు. ఆ ఉద్యమ ఫలితమే ఈరోజు యూపీఏ ప్రభుత్వంలో మన్మోహన్ సింగ్ గారి హయాంలో పోడు పట్టాలను మంజూరు చేయడం ప్రారంభమైందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజా సంఘాలన్నీ కూడా తమ ఉద్యమానికి మద్దతు పలికాయని,ఆరోజు ప్రభుత్వ చట్టాలు చాలా కఠినమైన నిబంధనలో ఉండడంతో మా ఉద్యమంతో అవన్నీ సడలింపులు జరిగాయన్నారు.తమ ఉద్యమ ఫలితంగానే ఈరోజు ఎక్కడైతే గిరిజనులు భూమిని సాగు చేసుకుంటున్నారో ఆ భూమి వారికి చెందిన ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలు కూడా పోడు పట్టాగా ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు.ఒకరకంగా గిరిజన జాతి కోసం చేసిన ఈ పోరాటంలో తాను కూడా సఫలీకృతమయ్యానన్న సంతోషం తనకు మిగిల్చిందన్నారు. ఇక వినియోగదారుల సంఘంలో కూడా పెద్ద ఎత్తున ఉద్యమాలు నడిపిన సందర్భాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. సాధారణంగా గిరిజనులు నిరక్షరాసులనే కారణంగా ప్రతి ఒక్కరూ సంతల్లో వారిని మోసం చేసేవారన్నారు.ఆ మోసాలను అరికట్టేందుకు దళారీ వ్యవస్థ నిర్మూలన కోసం తాము నిరంతరం పోరాటం చేశామన్నారు. ఇప్పటికీ గిరిజనులు వ్యాపారుల చేత సంతల్లో మోసపోతూనే ఉన్నారన్నారు. ఇక ఉపాధ్యాయుడిగా ఉంటూనే ఎటువంటి లాభా పేక్ష లేకుండా డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడిగా తాను సామాజిక సేవలో అనేక బాధ్యతలు నిర్వహించినట్టు ఆయన తెలిపారు.మిగిలిన ఉపాధ్యాయ సంఘాల కంటే డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ విభిన్నంగా ప్రజా సమస్యల పరిష్కారంలో అత్యంత పారదర్శకంగా నిబద్ధతతో సేవలందించిందని చెప్పుకొచ్చారు.అన్ని విధాలుగా మరింత విస్తృతంగా సేవలు చేయొచ్చు అనే ఉద్దేశంతో తాను రాజకీయాల్లోకి అడుగుపెట్టడం జరిగిందన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన దగ్గర్నుంచి ఇప్పటివరకు గిరిజనులకు ఆయన అందించిన సేవలను గుర్తు చేస్తూ కోవిడ్ సమయంలో సుదూర ప్రాంతాల్లో ఇబ్బందులు పడుతున్న వారికి మందులు కూరగాయలు అందించి వారిని ఆదుకోవడంలో ఎలా సఫలీకృతుడయ్యారన్న విషయాన్ని దొన్నుదొర వివరించారు.

# సంపత్ వినాయకుడిని దర్శించుకున్న గంటా



**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** ఉగాది పండుగను పురస్కరించుకుని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం ఆశీలుమెట్ట సంపత్ వినాయగర్ ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ, ప్రసాదాలు అందజేశారు. అనంతరం తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి పరంగా కొత్త పుంతలు తొక్కాలని స్వామిని కోరుకున్నానని తెలిపారు. యువతకు భరోసా ఇచ్చేలా గత ఏడాది మెగా డీఎస్సీ ద్వారా 15 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు.. ఇటీవల 6 వేల కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. 10 వేల పోస్టులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం ద్వారా ఈసారి ఉగాదిని సీఎం చంద్రబాబు నాయుడు ఉద్యోగ నామ సంవత్సరంగా చేశారని పేర్కొన్నారు. దేశంలో ప్రతిపాదిస్తున్న ప్రాజెక్టుల్లో మూడో వంతు ఆంధ్రప్రదేశ్ కు వస్తుండగా.. అందులో మూడో వంతు విశాఖలో ఏర్పాటు చేస్తున్నారని వివరించారు. సీఎం చంద్రబాబు విజన్ కు మంత్రి లోకేష్ యాక్షన్ తోడైతే అభివృద్ధి ఎంత వేగంగా ఉంటుందో ఆంధ్రప్రదేశ్ ప్రజలు చూస్తున్నామని తెలిపారు.

# మండలంలో వర్షం



**దుంబ్రిగుడ, మార్చి 19, మేజర్‌న్యూస్:** మండలంలో గురువారం సాయంత్రం ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. పిడుగుల శబ్దలతో వర్షం కురవడంతో గిరిజనులు గురయ్యారు. గత మూడు, నాలుగు రోజుల నుంచి వరుసగా పిడుగుల శబ్దాలతో కూడిన వడగళ్ల వర్షం కురుస్తుంది. ఉదయం నుంచి మధ్యాహ్నం సుమారు మూడు గంటల వరకు ఏకధాటిగా ఎండలు కాస్తుండడంతో ఉక్క పోతకు గురవుతున్న మండల వాసులు ప్రతిరోజు సాయంత్రం సమయంలో వర్షం కురుస్తుండడంతో వాతావరణం చల్లబడుతుండడంతో మండల వాసులు కొంత సేద తీరుతున్నారు.

## ఆరిలోవలో ఘనంగా నూకాలమ్మ తల్లి జాతర

### - ఊరేగింపులో ఏడువాక దంపతులు



**ఆరిలోవ, మార్చి 19, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,11వ వార్డు,పాత ఆరిలోవలో వెలిసియున్న శ్రీ నూకాలమ్మ తల్లి జాతర సందర్భంగా లీలా సుందరయ్య నగర్ గ్రామం నుండి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారి ఘటాలను వీధుల్లో ఊరేగిస్తూ లీలా సుందరయ్య నగర్ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు టిడిపి అధ్యక్షులు మరియు లీలాసుందరయ్య నగర్ పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు,చొప్ప సూర్యకుమార్, బండారు శంకర్రావు,ఎన్ అవతారం, వేమలి ఈశ్వర్రావు, తమటపు అప్పారావు, పాసిలి సన్యాసినాయుడు, వర్రి సన్యాసప్పదు, బండారు సన్యాసిరావు, రావి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితుడకు ఆర్థిక సహాయం



**పద్మనాభం, మార్చి 19, మేజర్‌న్యూస్:** దీర్ఘకాలికంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న అవినాపు పద్దరాజు నాగలక్ష్మి ల కుమారుడు భరత్( 11) కిడ్నీ సమస్య ఉండటంవల్ల ఈ సమస్య మరింత ఎక్కువ అవటం ఒక నెల రోజులు నుంచి మరీ ఇబ్బంది ఎక్కువ అవ్వడంతో హాస్పిటల్లో వైద్యం పొందుతూ ఉన్నారు. పెద్దరాజు కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగు లేనందున దాతల సహాయ సహకారాలతో బుధవారం పెద్దరాజు కుటుంబ ఇంటి వద్దకు వెళ్లి ఆయన కుమారుడు భరత్ కు 51 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. దాతలు చేసిన ఈ సహాయ సహకారాలకు పెద్దరాజు కుటుంబ సభ్యులు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు కంటుబోతు సుమంత్ నాయుడు, బుగత రాము, బుగత శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# దాబాగార్డెన్స్‌లో పేకాట రాయళ్ల ఆట గుట్టు రట్టు

**- 10 మంది అరెస్ట్, రూ 1,09,670 నగదు సీజ్**




**క్రైం బ్యూరో, మార్చి 19, మేజర్‌న్యూస్:** నగరంలో పేకాట రాయళ్ల ఆట టాస్క్‌ఫోర్స్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు.వరుస గా పేకాట స్థావరాలపై దాడులు పోలీసులు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో దాబాగార్డెన్స్ ప్రాంతంలో ఉన్న వి ఫ్రైడ్ హోటల్‌పై పోలీసులు మెరుపుదాడి నిర్వహించి పేకాట ఆడుతున్న వారిని పట్టుకున్నారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హోటల్ గది నెం 301లో గోప్యంగా పేకాట జరుగుతున్నట్లు ప్రక్క సమాచారం అందడంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు ప్రత్యేక బృందంతో అక్కడికి చేరుకున్నారు. గదిలో తనిఖీలు నిర్వహించగా 10 మంది వ్యక్తులు జూదంలో పాల్గొంటూ పట్టుబడ్డారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.1,09,670 నగదును స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఉపయోగించిన సామగ్రిని కూడా పోలీసులు సీజ్ చేసినట్లు సమాచారం. ఈ ఘటనపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు టూ టౌన్ పోలీసులు వెల్లడించారు. నగరంలో పేకాట, ఇతర అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించామని, ఎవరైనా చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు కూడా తమ పరిసరాల్లో ఇలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని టాస్క్‌ఫోర్స్ సీఐ భాస్కర్ కోరారు.

# ఆరిలోవలో రౌడీ మూకల రచ్చ...

**- ఒంటరి వ్యక్తిపై కత్తులతో దాడి**

**ఆరిలోవ, మార్చి 19, మేజర్‌న్యూస్:** ఆరిలోవలో ఆకతాయిల అల్లర్లు హద్దులు దాటుతున్నాయి. రాత్రివేళల్లో గ్యాంగులుగా తిరుగుతూ అమాయకులపై దాడులు చేయడం భయాందోళనకు గురిచేస్తోంది. చట్టం-శాంతి భద్రత వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తే ఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. జీవీఎంసీ 9వ వార్డు సంజయ్ గాంధీ కాలనీకి చెందిన రఫీ హనుమంతువాక వద్ద ఒంటరిగా ఇంటికి వెళ్తుండగా, ముగ్గురు గుర్తుతెలియని దుండగులు అడ్డగించారు. జేబులు తనిఖీ చేసి, మొబైల్ ఫోన్ లాక్కోవడానికి యత్నించారు. ఫోన్ ఇవ్వడానికి నిరాకరించడంతో రౌడీ మూక ఒక్కసారిగా దాడికి దిగింది. ముఖంపై విచక్షణారహితంగా గుద్దులు కురిపించడంతో పాటు, ఒంటిపై కత్తులతో దారుణంగా పొడిచారు. రక్తపు మడుగులో కూలిపోయిన రఫీని స్థానికులు, బంధువులు ఆసుపత్రికి తరలించారు. మొదట విమ్స్‌కు తీసుకెళ్లగా, పరిస్థితి విషమంగా ఉండటంతో కేజీహెచ్‌కు రిఫర్ చేశారు. ప్రస్తుతం అతను ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నట్టు సమాచారం. ఘటనపై స్పందించిన ఆరిలోవ పోలీసులు కేసు నమోదు చేసి దుండగుల కోసం వేట ప్రారంభించారు. ఘటనాస్థలానికి చేరుకుని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. కాగా ఈ సంఘటన పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళల్లో పహారా ఎక్కడ? గ్యాంగుల ఆగడాలకు చెక్ పెట్టేది ఎవరు? ప్రజల భద్రతపై పోలీసుల నిర్లక్ష్యమేనా? అంటూ స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



## మధురవాడ సిఐటీయు ఆధ్వర్యంలో తోపుడు కార్మికుల ఉగాది వేడుకలు



**మధురవాడ, మార్చి 19, మేజర్‌న్యూస్:** మధురవాడ పీఎం పాలెం మొదటి బస్ స్టాపు వద్ద సిఐటీయు ఆధ్వర్యంలో తోపుడు బండ్ల కార్మికులు పరాభవ నామ సంవత్సర ఉగాది పండగ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తోపుడు బండ్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వైదనూర్జి, ఎస్ రాజశేఖర్ మాట్లాడుతూ అమెరికా, ఇజ్రాయిల్ పశ్చిమ ఆసియాలో సృష్టించిన యుద్ధం కారణంగా అన్నిరకాల వ్యాపారులు వృత్తి దారులతో పాటు తోపుడు బండ్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలియ జేశారు. అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాధులు డోనాల్డ్ ట్రంప్, నేతన్యాహు ఈ పరాభవం నామ సంవత్సరం ప్రారంభ సందర్భంగా పరాభవం తప్పదని హెచ్చరించారు. కాగా సిఐటీయు జోన్ అధ్యక్షులు డీ అప్పలరాజు, నాయకులు పి రాజ్ కుమార్, కిషోర్, సాయి, సునీత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మరింత అభివృద్ధి, శక్తి వంతం ఐన నియోజకవర్గం గా పెందుర్తి

**పెందుర్తి, మార్చి 19, మేజర్‌న్యూస్:** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ రోజు పెందుర్తి ఎమ్మెల్యే శ్రీ పంచకర్ల రమేష్ బాబు గారు పెందుర్తి వెంకటాద్రి పై గల శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని స్వామి వారి యొక్క తీర్థప్రసాదాలు సేకరించడం జరిగినది. అలాగే చిన్నముసిడివాడ కూడలిలో గల శ్రీ శ్రీ శ్రీ పంచముఖ అభయాంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పరుగులు పెడుతూ ఉందని ఈ వరవడిని మరింత పెంచి పెందుర్తి నియోజకవర్గాన్ని అత్యంత శక్తివంతంగా తీర్చి దిద్దుతామని వెల్లడించారు వీరితోపాటు పెందుర్తి పిఏసిఎస్ చైర్మన్ అయితే సింహాచలం గారు మాజీ కార్పొరేటర్ శ్రీమతి శ్రీ వసంత శంకర్రావు గారు,పెందుర్తి ఏఎంసి డైరెక్టర్ నాయుడు గారు, హైమావతి గారు, లక్కీ గోవిందు గారు, వార్డు అధ్యక్షులు సేనాపతి సోమశేఖర్ గారు, డిబిఎల్ నాయుడు గారు, పిన్నింటి పార్వతి గారు, సీనియర్ నాయకులు రాజా సుధాకర్ గారు,కరణం కనకారావు గారు,దాట్ల మధుగారు,వేగి దివాకర్ గారు, హరి గోపాల్ గారు ముక్క చిన్నారావు గారు,ముక్క సంతోష్ గారు, రాపర్తి కిషోర్ గారు,ముమ్మన గురువులు గారు, దారపు వెంకటరమణ గారు మొదలగు పెందుర్తి మండలం ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు



## జాబ్ క్యాలెండర్ విడుదలతో నిరుద్యోగులకు నిజమైన ఉగాది పండుగ

**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు నూతన ఆశలు నింపిన ఘనత రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గారికే దక్కుతుందని చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ తెలిపారు. జాబ్ క్యాలెండర్ విడుదలతో నిరుద్యోగులకు ఇది నిజమైన ఉగాది పండుగగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రి నారా లోకేష్ చొరవతో యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించబడుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో మొత్తం 10,060 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే పెద్ద ఎత్తున ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేపట్టడం శుభపరిణామమని అన్నారు. మంత్రి నారా లోకేష్ గారికి నిరుద్యోగుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. నిరుద్యోగులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తోందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ఏయూ దూరవిద్య కేంద్రంలో ఉగాది సంబరాలు



**విశాఖ ఎడ్యుకేషన్, మార్చి 19, మేజర్‌న్యూస్:** ఆంధ్ర యూనివర్సిటీ సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ లో ఘనంగా ఉగాది వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి సి.డి.ఓ.ఈ డైరెక్టర్ ఆచార్య డి.ఏ నాయుడు మఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఫైన్ ఆర్ట్స్ విభాగం విద్యార్థిని సహకారంతో సి.డి.ఓ. ఈ ఆన్లైన్ ఆఫ్ లైన్ విభాగాల మహిళలు వేసిన రంగవల్లులు ఆకర్షణగా నిలిచాయి. అందమైన రంగవల్లులను తీర్చిదిద్దిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఉద్యోగుంలా చక్కని వాతావరణంలో తెలుగు సంస్కృతులను ప్రతిబింబిస్తూ వేడుకలు జరుపుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్, అన్ని విభాగాల సూపరిండెంట్లు, ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మంత్రి పదవి నాకు కొత్త కాదు

**: గంటా**



**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** మంత్రి పదవి తనకు కొత్త కాదని, ఉమ్మడి రాష్ట్రంలోనూ.. విభజిత ఆంధ్రప్రదేశ్ లోనూ మంత్రిగా పని చేశానని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఉగాది సందర్భంగా దర్శనం కోసం గురువారం ఆశీలుమెట్ట సంపత్ వినాయగర్ ఆలయానికి వచ్చిన ఆయన్ని మీడియా ప్రతినిధులు కలిసి.. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని వార్తలు వస్తున్నాయి కదా! మంత్రి పదవి ఆశిస్తున్నారా? అని ప్రశ్నించగా, ఎవరిని తీసుకోవాలి.. ఎవరిని తప్పించాలి అనే విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి పూర్తి స్పష్టత ఉంటుందని చెప్పారు. దేశంలోనే సీనియర్ రాజకీయ నాయకుడైన చంద్రబాబుకు ఏ నిర్ణయం ఎప్పుడు తీసుకోవాలో తెలుసునని.. సరైన సమయంలో సరైన నిర్ణయం ఉంటుందని భావిస్తున్నానని చెప్పారు. ప్రస్తుతానికైతే మంత్రివర్గ విస్తరణ వార్తలు ఊహాగానాలేనని చెప్పారు.

# ఉపాధ్యాయుడు గోవిందరావుకు "సాహితీ సింహ" బిరుదు



**నరసన్నపేట మార్చి19 మేజర్‌న్యూస్:** పోలాకి మండలం కొత్త రేవు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న యారబాటి గోవిందరావుకు పలాస కాశీబుగ్గ జన జాగృతి సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తరాంధ్ర కవి సమ్మేళనం కార్యక్రమంలో "సాహితీ సింహ" బిరుదునిచ్చి ఘన సన్మానం చేసి సత్కరించారు. గోవిందరావు తన రచనల ద్వారా సామాజిక చైతన్యాన్ని ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతున్నారు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ, సామాజిక స్పృహతో రచనలు చేయడం పట్ల జన జాగృతి ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. తనకు బిరుదు నిచ్చి సత్కరించిన సంస్థ వారికి గోవిందరావు కృతజ్ఞతలు తెలియజేశారు. నరసన్నపేట మండలం బొరిగివలస గ్రామానికి చెందిన గోవిందరావును గ్రామస్తులు అభినందించారు.

# బొమ్మికపేట' లో రైతన్న మీకోసం కార్యక్రమం



**సారవకోట మార్చి 19 మేజర్‌న్యూస్** :సారవకోట బొమ్మికపేట వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలైన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత సాగు, సాంకేతిక వ్యవసాయ వినియోగము, ఆహార శుద్ధి పరిశ్రమల విస్తరణ, రైతులకు ఆర్థిక సహాయముపై మరియు ఏం కిషన్ అన్నదాత-సుఖీభవ పంపిణి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడమే రైతన్న మీకోసం వార్షికోత్సవాలు ముఖ్య ఉద్దేశమని సారవకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ అన్నారు.రైతన్నకు ఇచ్చిన హామీ మా కూటమి ప్రభుత్వం నిలబెట్టుకున్నాం అన్నదాత కుటుంబాల్లో ఉగాది ఆనందం తెచ్చాం, అన్నదాత పిఎం కిషన్ ద్వారా ప్రతి రైతుకు సంవత్సరానికి రూ. 20,000 ఆర్థిక సహాయం ఇచ్చాము.మొత్తం 46,85,838మంది రైతులకు రూ.8,985కోట్ల సాయం చేయటం జరిగిందని . రైతన్న సంక్షేమం కోసం ధాన్యం కొనుగోలు ద్వారా రూ.10,571కోట్లు సకాలంలో చెల్లింపులు, 41.38 లక్షలు టన్నులు ఎరువులు సరఫరా, రాయితీ విత్తనాలకు రూ. 240కోట్లు, వ్యవసాయ యాంత్రికరణకు రూ.219 కోట్లు, వెలికొండ,పోలవరం వంటి భారీ ప్రాజెక్టులో నిర్మాణము, 100% రాయితీతో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు పంపిణీ, పెద్ద ఎత్తున ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ నెలకొల్పటము, పంట నష్టపోని రైతులకు ఇన్పుట్ సబ్సిడీ గా 310కోట్లు, కౌలు రైతులకు రూ. 3,7688.41కోట్లు పంట రుణాలు పంపిణీ చేయటం ద్వారా రైతు స్వయం సమృద్ధిగా ఎదిగే వేదికను సృష్టిస్తుంది. రైతుకు నీరు విత్తనము ఎరువు సాంకేతిక యంత్రాలు, రుణాలు, మార్కెటింగ్ ప్రాసెసింగ్, పరిహారం అన్ని ఒక సమగ్ర విధానం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ అన్నారు.

# యువ కవి నీలం గేదెలకు ఘన సన్మానం...



**శ్రీకాకుళం, మార్చి 19 మేజర్‌న్యూస్:**శ్రీకాకుళం నగరంలోని హోటల్ గ్రాండ్ వేదికగా 'తెలుగు రచయితల వేదిక' (తెరవే) ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన శ్రీ పరభావ నామ సంవత్సర ఉగాది వేడుకల్లో యువ కవి మరియు రచయిత నీలం గేదెల ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు.ఈ కార్యక్రమంలో డా. బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్. రజని, కొనే శ్రీధర్ గారు హిందీ సలహా మండలి సభ్యులు ఆర్థిక శాఖ భారత ప్రభుత్వం, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖాధికారి కె. చెన్నకేశవరావు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి. జగన్మోహనరావు తదితర ప్రముఖులు పాల్గొని కవులను అభినందించారు.

## కృత్రిమ గర్భధారణ లక్ష్యాల సాధనకు విశేష కృషి




**కోటబొమ్మాళి, మార్చి 19, మేజర్‌న్యూస్:**పాడి పశువులలో కృత్రిమ గర్భధారణ లక్ష్యాలను సాధించడంలో విశేష కృషి చేసినందుకు గాను మండలం కురుడు పశు వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ కు ఉగాది పురస్కారం ఆయనకు అందింది. 2021-22 ఆర్థిక సంవత్సరం నుండి 2025-26 ఆర్థిక సంవత్సరం వరకు పశు వైద్య చికిత్సాలయం కురుడు నందు గడిచిన ఐదు సంత్సరాలు పశు వైద్యునిగా విశేష కృషి చేశారు. ఈ మేరకు గుంటూరులో రాష్ట్ర స్థాయి అవార్డును సిఈఓ డాక్టర్ ఎం. శ్రీనివాస రావు చేతులమీదుగా గురువారం అందుకున్నారు. ఐతే ఈ పురస్కారాన్ని ఏడుగురు అందుకున్నారు. వరుసగా ప్రతి సంవత్సరం ఆరోహణ క్రమంలో పురోగతి సాధించడం వలన డాక్టర్ కిరణ్ కు ఈ గుర్తింపు వచ్చింది. పశు ఘనాభివృద్ధి సంస్థ ఈ అవార్డు అందజేసింది.

## ప్రజాసేవ లక్ష్యంగా పని చేస్తున్న జూనియర్ ప్రగడకు డాక్టరేట్ అవార్డు



**అచ్చుతాపురం మార్చ్ 19 మేజర్‌న్యూస్:**చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్. దేస్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ, ఆధ్వర్యంలో, విశాఖపట్నం పబ్లిక్ లైబ్రరీ లో. డాక్టరేట్ ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది సమాజ. సేవ చేస్తూ, కరోనా టైంలో, చేసిన సేవలను, గుర్తించి డాక్టరేట్ (సోషల్ సర్వీస్) ప్రగడ నాగేశ్వరరావు( జూనియర్) కి. ఈ క్రింది వారి చేతుల మీదుగా. తీసుకోవడం జరిగింది డాక్టర్ ఆమోస్ జేమ్స్ యూనివర్సిటీ. హెడ్, డాక్టర్ కలే లక్ష్మణరావు అడ్వకేట్, డాక్టర్ వై ఏ చిన్నారావు, చేయూత సోషల్ సర్వీస్ డైరెక్టర్, డాక్టర్ ఉమామహేశ్వరి మదర్ తెరిసా అవార్డు గ్రహీత స్కూల్ టీచర్, ప్రత్తిపాటి ప్రసాద్ చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ స్టేట్ డైరెక్టర్, రైట్ రెవరెండ్, బిస్సాప్ త్రిపాటి ఫ్రమ్ ఢిల్లీ యూనివర్సిటీ హెడ్, ప్రొఫెసర్ లీలావతి పాడేరు. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# గ్రామాల పర్యటనలో ఎమ్మెల్యే సమస్యలపై తక్షణ స్పందన



**శ్రీకాకుళం మార్చి 19 మేజర్‌న్యూస్** :ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ గురువారం ఉదయం శ్రీకూర్మం పంచాయతీ పరిధిలోని తండ్యాలపేట గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది నూతన సంవత్సరంలో ప్రజలందరికీ శ్రేయస్సు, సుభిక్షం కలగాలని ప్రార్థించారు.అనంతరం గ్రామ ప్రజలతో సమావేశమై వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తాగునీటి కొరత, అంతర్గత రహదారుల దుస్థితి, డ్రైనేజీ సమస్యలు, విద్యుత్ సరఫరా లోపాలు తదితర ప్రాధాన్య సమస్యలను ఎమ్మెల్యే కు తెలిపారు. ఈ సమస్యలపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, త్వరితగతిన పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ప్రాథమిక సదుపాయాలు మెరుగుపడేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం తన ప్రాధాన్యత అని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఉగాది పర్వదినం ప్రాముఖ్యతను వివరించిన ఎమ్మెల్యే, ఉగాది పచ్చడిలోని ఆరు రుచుల్లా జీవితం కూడా సుఖదుఃఖాలతో కూడుకున్నదని, ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ గ్రామ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే గ్రామ పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలు ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామీణ సంస్కృతి పశు సంపద పరిరక్షణే మన సంపద



**కోటబొమ్మాళి, మార్చి 19, మేజర్‌న్యూస్:**గ్రామీణ సంస్కృతి, పశు సంపద పరిరక్షణే మన అసలైన సంపద అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గురువారం ఉగాదిని పురస్కరించుకొని తన స్వగ్రామం నిమ్మాడలో మంత్రి దంపతులు పశువులకు పశు గ్రాసాన్ని అందజేసి ప్రత్యేక పూజ నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో పశువులను సంరక్షించి ఉగాది పూట పూజించడం సంప్రదాయాలను కొనసాగించడమే అన్నారు.

# అనకాపల్లి జిల్లా ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు

**– జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా.**



**అనకాపల్లి, మార్చి 19, మేజర్‌న్యూస్:** తెలుగు నూతన సంవత్సర ప్రారంభ సూచికగా జరుపుకునే ''పరాభవ' నామ సంవత్సర ఉగాది', ముస్లిం సోదరుల పవిత్ర పండుగ 'రంజాన్' పురస్కరించుకుని అనకాపల్లి జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా హృదయపూర్వక శు భాకాంక్షలను గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.??"ఈ ఉగాది పర్వదినం జిల్లాలోని ప్రతి కుటుంబంలో కొత్త వెలుగులను నింపాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నానన్నారు. "క్రమశిక్షణ, దాతృత్వం, పవిత్రతకు నిలువుటద్దం రంజాన్. ముస్లిం సోదర సోదరీమణులందరూ ఈ పండుగను భక్తిశ్రద్ధలతో, సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఈ పర్వదినం సమాజంలో శాంతి, ప్రేమ, సోదరభావాన్ని మరింత పెంపొందించాలన్నారు. అల్లాహ్ ఆశీస్సులతో, ప్రకృతి దీవెనలతో జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు చేకూరాలని, పండుగలను అందరూ శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# బ్యాట్మెంటన్ లో ప్రతిభ సాధించిన క్రీడాకారులకు సన్మాన కార్యక్రమం



**అచ్చుతాపురం మార్చ్ 19మేజర్‌న్యూస్..** అచ్చుతాపురం మండలం నునపర్తి గ్రామంలో శ్రీ రామ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ రెడ్డి నగేష్ ఆధ్వర్యంలో ఈ మధ్యకాలంలో అంతర్జాతీయంగా రాణించిన క్రీడాకారులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు నియోజవర్గ పరిశీలికులు బొండ జగన్నాథం రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ , రాష్ట్ర కార్యదర్శి మరియు యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ ధూళి రంగనాయకులు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పీలా తులసీరామ్,కాండ్రేగుల అప్పారావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు గారు,యలమంచిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూనిశెట్టి రమణ హాజరయ్యారు

# పరాభవ నామ సంవత్సరంలో అంతా మంచే జరుగుతుంది

**– దేవరాపల్లి రామాలయంలో పంచాంగ శ్రవణం – ఘనంగా ఉగాది వేడుకలు**

**దేవరాపల్లి, మార్చి19, మేజర్‌న్యూస్ :** పరాభవ నామ సంవత్సరంలో గ్రామానికి అంతా మంచే జరుగుతుందని, మనలోని దుర్గుణాలను తొలగించడానికి, మంచి వైపు వెళ్లడానికి సరైన మార్గాన్ని సూచించే సంవత్సరం ఈ పరాభవ నామ సంవత్సరమని గ్రామ పురోహితులు చంద్రమౌళి లక్ష్మీపతి శర్మ, సంతోష్ కుమార్ గ్రామ ప్రజలకు వివరించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని షడ్రుసులతో కూడిన ప్రసాదాన్ని స్వీకరించి స్థానిక రామాలయంలో పంచాంగ శ్రవణం చేశారు. ఈ ఏడాది అంతా గ్రామ దేవతలకు, ప్రజలకు శుభప్రదంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పెద్దలంతా కలిసి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం అంత కలిసికట్టుగా పనిచేయాలని నిర్ణయించారు. అనంతరం వివిధ అంశాలపై గ్రామసభలో చర్చించారు. మండల కేంద్రం దేవరాపల్లిలో నిర్మించనున్న శ్రీ అభయాంజనేయ స్వామి 36 అడుగుల నిలువెత్తు విగ్రహాన్ని త్వరలో ప్రారంభిస్తున్నామన్నారు. ఈ విగ్రహ నిర్మాణం పూర్తి కావడానికి దాతలు ముందుకు రావాలని మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు డాక్టర్ వరదపురెడ్డి



సింహాచలం నాయుడు, ఎల్లేటి కరుణాకరరావు (మహేశ్వరీ నాయుడు ) వరదపురెడ్డి లలితా నాయుడు, గండిపడాల అప్పలరాజు, కొల్లి ఈశ్వరరావు, పరవాడ రవి, కె. వి రమణ, వేచలపు అప్పలనాయుడు, వాలేటి నాగరాజు, మోరా అప్పలకొండ, వెత్యా రమేష్, గుల్లిపల్లి మురళికృష్ణ, గొల్లిపల్లి అర్జునరావు, సబ్బవరపు మాలిబాబు, కొల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మశ్రీని కలిసిన దళిత రైతులు



**అచ్చుతాపురం, రాంబిల్లి మండలం మార్చ్,19 మేజర్‌న్యూస్:** పంచదార్ల గ్రామ దళిత రైతులు మంగళవారం వైసిపి యలమంచిలి నియోజకవర్గం ఇన్చార్జ్ కరణం ధర్మశ్రీని అనకాపల్లిలో కలిసి తమ సమస్యను తెలియజేశారు. దీనికి స్పందించిన ధర్మశ్రీ సమస్యను వైఎస్. జగన్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. దీనితో రైతులు తిరిగి దీక్ష స్థలానికి చేరి 43వ రోజు తమ నిరసనలు కొనసాగించారు. ప్రభుత్వం తన నిర్ణయం మార్చు కోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గ వికలాంగుల విభాగం అధ్యక్షులు రేబాకా రాము, ఉప్పులూరు నాయుడు, గూటాల నాగప్పారావు, గుడబండి అప్పారావు, గూటాల రాజు, అనంతరపు రాజు, గూటాల కనకరత్నం, అనంతపురం శేఖర్, గుడబండి సాయమ్మ, గూటాల చిరంజీవి పాల్గొన్నారు.

# ఏపీ పాటిపల్లి మోడల్ స్కూల్లో

**– ఇంటర్మీడియట్ కు ఆన్లైన్లో అప్లికేషన్స్– ప్రిన్సిపల్ ఎస్ శ్రీలక్ష్మి**



**మునగపాక మార్చి 19 మేజర్‌న్యూస్:** మండలంలో పాటిపల్లి ఏపీ మోడల్ స్కూల్స్‌లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం ఆన్‌లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పి.పి.యస్.శ్రీలక్ష్మి తెలిపారుఎంపీసీ, బైపీసీ, సీఈసీ మరియు ఎంఈసీ గ్రూప్స్ ఒక్కదానికి 40 సీట్స్ చొప్పున మొత్తం 160 సీట్లు ఉంటాయి.ప్రవేశాలు పూర్తిగా విద్యార్థులు ూాజ పరీక్షల్లో సాధించిన మార్కులు మరియు రిజర్వేషన్ల ఆధారంగా నిర్వహించబడతాయి. అర్హత గల విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేయాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆఫ్‌లైన్ దరఖాస్తులు స్వీకరించబడవు.దరఖాస్తుల స్వీకరణ 18.03.2024 నుండి మొదలై తేదీ 30-04-2026 కి ముగుస్తుంది. ఆన్‌లైన్ దరఖాస్తుల ఆధారంగా ఎంపికైన అభ్యర్థుల జాబితా సెలెక్షన్ కమిటీ ఆమోదంతో ప్రచురించబడుతుంది.ఎంపికైన విద్యార్థులకు పాఠశాల నుండి సమాచారం అందుతుంది మరియు నిర్దేశించబడిన తేదీల్లో సర్టిఫికేట్ ధృవీకరణ పాఠశాలలోనే నిర్వహించబడుతుంది. ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్ లో విద్యార్థులకు ఉచిత ఇంగ్లీష్ మీడియం విద్యతో పాటు ఆధునిక ల్యాబొరేటరీలు, లైబ్రరీ, నైపుణ్యంతో కూడిన ఉపాధ్యాయులు మరియు ఫౌండేషన్ కోచింగ్ అందించబడుతున్నాయి.అర్హత గల విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ పిల్లల ఉత్తమ భవిష్యత్తు కోసం ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్‌లో ప్రవేశం పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్పి. పి.పి.ఎస్. శ్రీలక్ష్మి తెలిపారు

# పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు



మునగపాక మార్చి 19 మేజర్ న్యూస్ : మండలం లో పల్లపు ఆనందపురం గ్రామంలో గురువారం రాత్రి నిర్వహించిన గ్రామదేవత పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టేజ్ ప్రోగ్రామ్ వద్ద, అదే గ్రామానికి చెందిన కర్రీ అనంత రామకృష్ణ ఏ అబ్బాస్ అనే వ్యక్తి మద్యం సేవించి వచ్చి పోలీసు విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా, గ్రామస్థులపై కూడా దౌర్జన్యంగా ప్రవర్తించాడు.ఈ నేపథ్యంలో, సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసామని ఎస్ఐ పీ ప్రసాదరావు తెలిపారు.గత వారం రోజుల క్రితం ఈ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు కొంతమంది వ్యక్తులను బైండోవర్ చేయడం జరిగింది. అందులో కర్రీ అనంత రామకృష్ణ ఏ అబ్బాస్ కూడా ఉన్నాడని,ముందస్తుగా బైండోవర్ చేసినప్పటికీ, సదరు వ్యక్తి పోలీసు విధులకు ఆటంకం కలిగిస్తూ, అక్కడ ఉన్న ప్రజలపై దౌర్జన్యంగా ప్రవర్తించినందుకు, అతని పై కేసు నమోదు చేశామని . ఎస్సై పి ప్రసాదరావు తెలిపారు

# ప్రజాసేవ లక్ష్యంగా పని చేస్తున్న జూనియర్ ప్రగడకు డాక్ రేట్ అవార్డు

**అచ్చుతాపురం మార్చ్ 19 మేజర్‌న్యూస్:** చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్. డేస్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ, ఆధ్వర్యంలో, విశాఖపట్నం పబ్లిక్ లైబ్రరీ లో. డాక్టరేట్ ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది సమాజ. సేవ చేస్తూ, కరోనా టైంలో, చేసిన సేవలను, గుర్తించి డాక్టరేట్ (సోషల్ సర్వీస్) ప్రగడ నాగేశ్వరరావు( జూనియర్) కి. ఈ క్రింది వారి చేతుల మీదుగా. తీసుకోవడం జరిగింది డాక్టర్ ఆమోస్ జేమ్స్ యూనివర్సిటీ. హెడ్, డాక్టర్ కలే లక్ష్మణరావు అడ్వకేట్, డాక్టర్ వై ఏ చిన్నారావు, చేయూత సోషల్ సర్వీస్ డైరెక్టర్, డాక్టర్ ఉమామహేశ్వరి మదర్



తెరిసా అవార్డు గ్రహీత స్కూల్ టీచర్, ప్రత్తిపాటి ప్రసాద్ చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ స్టేట్ డైరెక్టర్, రైట్ రెవరెండ్, బిస్సాప్ త్రీపాటి ఫ్రమ్ ఢిల్లీ యూనివర్సిటీ హెడ్, ప్రొఫెసర్ లీలావతి పాడేరు. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## తెలుగు యువత అధ్యక్షులుగా కొట్టుమూరి చిట్టీశ్వరరావు నియమకం

**– తెలుగుదేశం పార్టీలో నామినేటెడ్ పదవుల సందడి**

**– కష్టపడ్డ వారికి ఎప్పుడు గుర్తింపు ఉంటుంది – రాష్ట్ర రహదారుల కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు**



**అచ్చుతాపురం, మార్చ్ 19, మేజర్‌న్యూస్:**ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ లో పదవులు సందడి అచ్యుతాపురం మండలం కొండకర్ల గ్రామానికి చెందిన కట్టుమూరి చిట్టీశ్వరరావుకు ఎలమంచిలి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా ఈయన ఎలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మరియు రాష్ట్ర రహదారుల కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు కు మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావుకు మా మీద నమ్మకం ఉంచి ఈ పదవులు నాకు ఇచ్చినందుకు అభినందనలు తెలియజేశారు అలాగే చిట్టేశ్వరావును కొండకర్ల గ్రామ శాఖ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ప్రధాన కార్యదర్శి బొద్దుపు సుధాకర్, టిడిపి సీనియర్ నాయకులు గ్రామ అధ్యక్షులు దాసరి నరసింహ రావు మరియు కూటమి నాయకులు అభినందనలు తెలియజేశారు

## శ్రీ అభయాంజనేయ విగ్రహానికి భక్తులు విరాళాలు

**దేవరాపల్లి, మార్చి 19, మేజర్‌న్యూస్** : మండల కేంద్రం దేవరాపల్లిలో నూతనంగా నిర్మించనున్న శ్రీ అభయాంజనేయ స్వామి 36 అడుగులు నిలువెత్తు విగ్రహానికి భారీగా విరాళాలు గ్రామస్తులు అందిస్తున్నారు. ఉగాది సందర్భంగా స్థానిక రామాలయంలో పంచాంగ శ్రవణం గురువారం



జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పెద్దలు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు పిలుపుమేరకు గ్రామానికి చెందిన కొంతమంది శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణం కోసం విరాళాలు అందించారు. విరాళాలు ఇచ్చిన దాతలుగుల్లిపల్లి మురళి ( ఉయ్యాల చింతగడ్డ నీటి సంఘం చైర్మన్ 20, వేలు, నీలం సూర్యనారాయణ, చంద్రకళ దంపతులు రూ.10 వేల 116,కొల్లి ఈశ్వరావు (వార్డు మెంబర్ ) 10 వేలు,గొర్లి దేముళ్ళు (మేస్త్రి )10 వేలు, కొరుప్రోలు చంద్రరావు 5 వేలు చొప్పున శ్రీ అభయాంజనేయ ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వరదపురెడ్డి లలితా నాయుడు, ఎల్లెటి కరుణాకర రావు, వెత్సా రమేష్, వాలేటి నాగరాజు, బంధం అప్పలరాజు, అల్లు బద్దం, సబ్బవరపు మాలి బాబు, కొల్లి సురేష్, కంచిమాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## గేట్ ఫలితాల్లో సత్తా చాటిన హర్షిత్



**దేవరాపల్లి, మార్చి 19, మేజర్ న్యూస్** : మండలంలోని నాగయ్యపేట గ్రామానికి చెందిన వేచలపు హర్షిత్ గేట్ ఫలితాలలో ఆల్ ఇండియా 67 ర్యాంకు సాధించి ఫలితాల్లో సత్తా చాటాడు. తల్లిదండ్రులు వేచలపు నరేంద్ర, పార్వతిదేవి దంపతులు కుమారుడు సాధించిన విజయానికి స్వీట్లు తినిపించి ఆనందం వ్యక్తం చేశారు. అలాగే గతంలో వీళ్ళ అమ్మాయి వేచలపు వర్షిణీ ఎంబిబిఎస్ లో సత్తా చాటి గవర్నమెంట్ మెడిసిన్ కాలేజీలో ఎంబిబిఎస్ చదువుతున్నారు. ఆ పిల్లలు చదువు పట్ల ఉన్న శ్రద్ధకు సాధిస్తున్న విజయాలకు ఆ గ్రామంలోని వారంతా ఆ ప్రతిభావంతులైన వర్షిణీ, హర్షిత్ కు పలువురు పెద్దలు, గ్రామంలోని యువత వారికి అభినందనలు తెలియజేశారు.

## వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు



**చోడవరం ( రావికమతం ) మార్చి 19 మేజర్‌న్యూస్:** స్థానిక వాకర్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ తెలుగు నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా ఉల్లాసంగా అధ్యక్షులు ఓరుగంటి రాంబాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఎఆర్ జి శర్మ జ్యోతి ప్రజ్వలన చేయగా. ఆర్. విశ్వనాథం ప్రార్థన తో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.. నూతన సంవత్సర గోచార ఫలితాలు పి రాజశేఖర్ వివరించారు . ప్రస్తుతం జరుగుతున్న యుద్ధం పై పంచాంగంలో ముందుగానే పేర్కొన్న విషయాన్ని వినిపించారు. వివిధ రకాల యోగాసనాలు యోగ గురువు శ్రీను ప్రదర్శించారు.కవితల పోటీల్లో విజేతలు వరుసగా జె. కాశీరాజు, ఎం.వి. స్వామి, డొంకాడ శ్రీనులు కు బహుమతులు ఇచ్చారు. పాటల పోటీ లో జె.కాశీరాజు పాడిన పాటకు మొదటి బహుమతి వచ్చింది.జి. నాగేశ్వరరావు అల్లూరి సీతారామరాజు ఏకపాత్రాభినయంతో అహుతులను అలరించారు..విద్యార్థిని ఆనుపోజు జ్యోతిక చేసిన సంప్రదాయ నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. కళాకారులను సన్మానించాం.. డేవిడ్ పాల్గొన్నారు.. స్వామి, రమణ మాస్టర్లు వ్యాఖ్యతలుగా వ్యవహారించారు. విజేతలకు, కళాకారులకు బహుమతులను క్లబ్ పూర్వపు సంయుక్త కార్యదర్శి కె.సుధీర్ సమకూర్చారు.. జాజుల జగ్గారావు రాయవరపు కన్నం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## సమాజాన్ని ప్రతిబింబించేది తెలుగు సాహిత్యం



**పలాస, మార్చి 19, మేజర్ న్యూస్:**సమాజాన్ని ప్రతిబింబించేది తెలుగు సాహిత్యం అని,సాహిత్యాన్ని,సాహితీ వేత్తలను కాపాడుకోవలసిన బాధ్యత మన అందరి పై ఉందని పలాస జన జాగృతి సాహితీ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు డాక్టర్.కుమార్ నాయక్ అన్నారు.కాశీబుగ్గ గురుకుల పాఠశాలలో గురువారం జన జాగృతి సాహితి సాంస్కృతిక వేదిక సౌజన్యంతో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం జిల్లా విశ్రాంత రిజిస్టర్ బట్టా నాగేశ్వరరావు మాట్లాడుతూ సమకాలీన పరిస్థితులలో సాహిత్యాన్ని భద్రపరచాలని కోరారు.సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తెప్పల.కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆహ్వానిత కవులకు ఉగాది శు భాకాంక్షలు తెలుపుతూ, కవులకు సత్కరించడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు.పరాభవ నామ సంవత్సరం పై పలువురు కవులు తమ కవితలను చమత్కరిస్తూ వివరించారు. అనంతరం బచ్చల జోషిత,మల్లవరపు యశస్విని,తనుశ్రీ శాస్త్రీయ,జానపద నృత్యాలు పలువురుని అలరించాయి.తులసి యోగేంద్ర మాస్టర్ పంచాంగ శ్రవణం,బమ్మిడి సుబ్బారావు వ్యాఖ్యానంతో ప్రారంభమైన కార్యక్రమం బచ్చల బాలరాజు వందన సమర్పణతో ముగిసింది.ఉగాది వేడుకల్లో భాగంగా 63 మంది కవులకు సత్కరిస్తూ సాహితీ సింహ బిరుదులు ప్రధానం చేస్తూ ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బండారి కాళిదాసు , ఉపాధ్యక్షులు శ్రీనివాస బాబ్జి,గౌరవ అధ్యక్షులు వెంకటాచలం,గణిత అవధాని మద్దు తిరుపతిరావు,లండ రుద్ర మూర్తి, మద్దునాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కొండకర్లలో ఘనంగా ఎల్లారమ్మ తల్లి పండుగ



**అచ్చుతాపురం మార్చ్ 19న్యూస్:**కొండకర్ల లో కొత్త అమావాస్య పర్వదినం ముగించుకొని ఎల్లారం పేరంటాలు దర్శనాలకు భక్తులు ఉదయం నుండి బారులు తీరారు ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారుసందర్భంగా



మండలంలో కొండకర్ల అందలపల్లి గ్రామంలో వెలిసియున్న ఎల్లారమ్మ పేరంటాలు పండుగను ఘనంగా నిర్వహించారు. మండలంలోని కొండాకర్ల గ్రామంలో గల నూకాలమ్మ అమ్మవారి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఈ పర్వదినం సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న చీమలపల్లి సర్పంచ్ మరియు ఎలమంచి నియోజక యువజన అధ్యక్షులు సియాద్రి బుజ్జి కొండకర్ల తెలుగుదేశం పార్టీ నాయకులు బోదుపు సుధాకర్ చోడిపల్లి గొల్లపాలెం గ్రామ యువ నాయకులు చోప్ప దుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఆలయ కమిటీ సభ్యులు ధర్మకర్త అడపా సూర్యనారాయణ, దాసరి నర్సింగరావు కోరుకొండ రమేష్ ఎల్లారమ్మ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## తిమిరాంలో ఉమామహేశ్వరుడికి ప్రత్యేక పూజలు

**– పంచాంగాన్ని తెలిపిన ఆలయ ప్రధాన అర్చకుడు పాకల కామేశ్వరరావు**



**దేవరాపల్లి, మార్చి19, మేజర్‌న్యూస్** : మండలంలోని తిమిరాం గ్రామంలో శ్రీ ఉమామహేశ్వరి దేవి ఆలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం ఆలయ ప్రధాన అర్చకుడు పాకల కామేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు పరాభవ నామ సంవత్సర విశిష్టతను ప్రజలకు తెలియజేశారు.ఈ సంవత్సర దేవత "నర్యాపస" పరాభవ అను పదమునకు అవమానం, ఓటమి, అసౌకర్యం, పరాజయం అనే అర్థములు కలుగుతుందని కామేశ్వరరావు తెలిపారు. ఈ సంవత్సరమునకు 'కేతువు' అధిపతి. కేతువు పితామహ, మోక్షానుభూతి కారకుడు. మంత్రానుష్టానము, పూర్వీకులు అనుసరించిన ధర్మ మార్గాన్ని తెలుసుకొని ఆచరించ ప్రయత్నించుట, పుణ్యక్షేత్ర సందర్శన, పవిత్ర నదీ స్నానం, పరోపకారం, ఆధ్యాత్మిక సాధనకు కృషి, దానధర్మములు, శ్రద్ధతో ఆచరించుట , పరిస్థితులను దైవసంకల్ప భాగములుగా భావించి ఘర్షణ లేకుండా ఉండుట తదితర ప్రయత్నములు వలన ఈ సంవత్సరం ఆనంద దాయకంగా ఉంటుందన్నారు. రవి ఆరుద్ర నక్షత్ర ప్రవేశం రాత్రి యందు జరుగుట వలన సుభిక్షము కలిగి సమస్త జీవరాశులు సుఖించును.16 వీసముల పంటకు 9 వీసముల పంట చేతికందును. వర్ష కుంచము బ్రాహ్మణ చేతిలో ఉండుటచే భయోత్పాతము, సామాన్య వర్షములు, ఆహార ధాన్యములు ధర బాగానే పెరుగుతాయని భక్తులకు ఈ ఏడాది పంచాంగ విశిష్టతను వివరించారు.

## ఘనముగా శ్రీముఖలింగం లో పంచాంగ శ్రవణం



**జలుమూరు, మార్చి 19,మేజర్‌న్యూస్ :** మండలములోని శ్రీముఖలింగం లో ఉగాది పర్వదినము సందర్భంగా గ్రామ పురోహితులు, వేద పండితులు బంకుపల్లి ఫణి బాబు పంచాంగ శ్రవణం గురువారము నిర్వహించగ గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అని టి ఏడుకొండల పేర్కొన్నారు. నూతన సంవత్సర ఫలితాలను ఆసక్తిగా విన్నారు. రైతులు తమ పంటలను ఏ విధముగా పండుతాయని, అదేవిధంగా వర్షాలు ఏ విధంగా ఏ విధంగా పడతాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉగాది పచ్చడి పంచుకుని, ఒకరినొకరు ఉగాది శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమము ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, స్థానిక సర్పంచి తమన్న గారి సతీషు, మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం, ఆలయ కమిటీ చైర్మన్ శివప్రసాద్, రిటైర్డ్ ఏయి రమణమూర్తి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు

**పలాస, మార్చి 19, మేజర్‌న్యూస్:**పలాస మండలం బ్రాహ్మణతర్లా బస్టాండ్ ఆవరణలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం



టిడిపి నాయకులు సల్ల విశ్వనాథం,కాంతమ్మ దంపతులు తమ సొంత నిధులతో చలివేంద్రం ఏర్పాటు చేశారు.మొదటి రోజు మజ్జిగ పంపిణీ చేశారు.వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులు,పాదచారులకు తాగునీరు అందుబాటులో ఉంచాలనే ఉద్దేశ్యంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రతీ రోజు తాగునీరు కుండలు అందుబాటులో ఉంటుందన్నారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు వడ్డి యాదగిరి,ఆళ్ళ కృష్ణారావు,ఆళ్ళ వెంకట్రావు,వూన జోగారావు,ఆళ్ళ సోమేశ్వరరావు, పాపారావు,తామడ మోహనరావు, ధర్మారావు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 5 సంవత్సరాలుగా పరారీ లో ఉన్న గంజాయి నేరస్తుడు అరెస్ట్



పరవాడ , మార్చి19, మేజర్ న్యూస్.జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ గంజాయి కట్టడి మరియు గంజాయి నేరస్తులపై నిరంతరం ఇస్తున్న ఆదేశాల మేరకు, ఇటువంటి నేరాలలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని సి.ఐ. ఆర్. మల్లికార్జున రావు తెలిపారు. పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి మరియు మత్తు పదార్థాల అక్రమ రవాణా, నిల్వ మరియు వినియోగంపై నిరంతరం నిఘా ఉంచి, చట్టపరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నేరం చేసి పరారీలో ఉన్న వారినీ గుర్తించి పట్టుకుని కోర్టు ముందు హాజరు పరచడం జరుగుతుందని వెల్లడించారు.ఈ నేపథ్యంలో, క్రైం నం. 172/2021 ఎన్ డి పి ఎస్ గంజాయి కేసులో సుమారు 5 సంవత్సరాలుగా పరారీలో ఉన్న ఎన్ బి డబ్ల్యునిందితుడు తహజీబ్ ఆలమ్ (దిడౌలి, అమ్రోహా జిల్లా, ఉత్తర ప్రదేశ్)ను పరవాడ పోలీస్ స్టేషన్ జి.ఎస్.వి. మహాలక్ష్మి మరియు హెడ్ కానిస్టేబుల్స్ ఆర్. జగన్మోహన్ రావు మరియు,. అనిల్ శివకుమార్ బృందం పట్టుకుని అనకాపల్లి తీసుకువచ్చి, గౌరవనీయులైన 10వ అదనపు జిల్లా ఒ సెషన్స్ న్యాయమూర్తి సమక్షంలో హాజరు పరచగా ముద్దాయినకి రిమాండ్ విధించగా సెంట్రల్ జైలు కు తరలించమని తెలిపారు. భవిష్యత్తులో కూడా గంజాయి అక్రమ రవాణా మరియు సంబంధిత నేరాలలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తెలియజేశారు.

# అత్యంత వైభవంగా నర్సీపట్నం నూకాంబిక అమ్మవారి జాతర

### – జాతరను దగ్గరుండి జరిపించిన స్పీకర్ కుటుంబం



**నర్సీపట్నం, మార్చి 19, మేజర్‌న్యూస్:**నర్సీపట్నం శ్రీ నూకాంబికా అమ్మవారి పండుగ అత్యంత వైభవంగా జరిగింది. రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు మూడు రోజుల పాటు స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించి ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కొత్త అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం నుంచే నూకాంబికా ఆలయానికి భక్తులు పోటెత్తారు. అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో తమ మొక్కులు చెల్లించుకున్నారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. క్రమశిక్షణతో దర్శనం చేసుకునేలా క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటుగా, ఎండ తీవ్రత నుంచి ఉపశమనం పొందేందుకు మజ్జిగ, ప్రసాదాలను పంపిణీ చేశారు.సాయంత్రం ఐదు గంటల సమయంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడి పాత నివాసం వద్ద గరగల సంబరం అట్టహాసంగా ప్రారంభమైంది. స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి, కోడళ్లు డాక్టర్ సువర్ణ, దివ్యశ్రీలు గరగలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆ గరగలను తలపై ఎత్తుకుని ఉత్సవానికి శ్రీకారం చుట్టారు. కోలాటాలు, శక్తి వేషాలు, కేరళ వాయిద్యాలు, తీన్మార్ డప్పుల హోరు మధ్య అమ్మవారి ఊరేగింపు కన్నుల



పండువగా సాగింది. ఊరేగింపుగా బయలుదేరిన గరగల సంబరం అభిద్ సెంటర్ వద్ద ఉన్న ఆలయానికి చేరుకుంది. అనంతరం అక్కడ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ పండుగ వాతావరణంలో జరిగిన సంబరాల్లో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, చింతకాయల రాజేష్‌లతో పాటు వేలాది మంది భక్తులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు.

## యువగలం హామీని నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం

### – ఉగాది కానుకగా జాబ్ క్యాలెండర్ – కర్రీ సాయి కృష్ణ



**మునగపాక మార్చి 19 మేజర్‌న్యూస్:** యువ గళంలో రాష్ట్ర ఐటీ శాఖ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేసిన పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం అని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ అన్నారు, ఈ సందర్భంగా కర్రీ సాయికృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు, యువతకు ఉగాది కానుకగా మెగా జాబ్ క్యాలెండర్ను రూపొందించారని,10,060 పోస్టులు భర్తీ చేయడానికి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రణాళికలు తయారు చేశారని కర్రీ సాయి కృష్ణ అన్నారు, ఈ 2026 సంవత్సరంలో , మే 15 నాటికి ఉన్నత విద్య పోస్టులుకై-1500,ఆగస్టు 15 నాటికి,గ్రూప్ వన్ 91, హోం శాఖలో-2778, ఇతర ఉద్యోగాలకై -928, సెప్టెంబర్ 15 నాటికి గ్రూప్ 2లో-750, ఇంజనీరింగ్ విభాగంలో-503, ఇతర శాఖలలో 506, అక్టోబర్ 15 నాటికి ఇతర శాఖలలో 506, పాఠశాల, ఇంటర్ శాఖలలో - 3004, మొత్తం10,060, పోస్టులలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ధ్యేయంతో రాష్ట్ర ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని అన్నారు, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ప్రయాణించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సలహాలు సూచనలతో రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న మంత్రి నారా లోకేష్ కు రాష్ట్ర ప్రజలంద తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ అన్నారు

## శ్రీ శ్రీ శ్రీ సంపత్ వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు

### – ఎం ఎల్ ఏ సుందరపు విజయ్ కుమార్



**అచ్చుతాపురం, మార్చ్ 19, మేజర్‌న్యూస్:**అనకాపల్లి జిల్లా.. యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ . విశాఖ జిల్లా సంపత్ వినాయక టెంపుల్ లో ..శ్రీశ్రీశ్రీ సిద్ధి వినాయక దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే తో. వినాయకుడు స్వామి విశేష పూజలు చేయించారు.అనంతరం ఆలయ



పెద్దలు ఎమ్మెల్యేని సత్కరించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు.... ఎమ్మెల్యే మాట్లాడుతూ....తెలుగు ప్రజల సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అయిన ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ ప్రతి తెలుగు వారి జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఉగాది నాడు ప్రారంభమయ్యే శ్రీ పంచాంగ నామ సంవత్సరం ప్రజలందరికీ శుభాలు, విజయాలు అందించాలని కోరుకున్నారు.రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని, ప్రతి కుటుంబంలో సిరిసంపదలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు.అలాగే ప్రజలందరూ తమ లక్ష్యాలను సాధిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని సూచించారు.ఈ ఉగాది పర్వదినం రాష్ట్రానికి మరింత అభివృద్ధి, ప్రజలకు శ్రేయస్సు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# పేదవాడి ప్రాణానికి ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసా

### - మాడుగుల ఎమ్మెల్యే బండారు

**పరవాడ, మార్చి19, మేజర్ న్యూస్:**ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరప్రదాయినిగా మారుతోందని,ఖరీదైన వైద్యం సామాన్యుడికి భారమవుతున్న తరుణంలో, ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక వెన్నుదన్ను అనేక కుటుంబాల్లో వెలుగులు నింపుతోందని తెదేపా సీనియర్ నేత,మాజీ మంత్రి, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు.?గురువారం పరవాడ మండలం వెన్నెలపాలెం లోని తన స్వగృహంలో ఎమ్మెల్యే బండారు ఇద్దరు లబ్ధిదారులకు సుమారు ?99,100/- విలువైన చెక్కులను అందజేశారు.అనారోగ్య కారణాలతో ఇబ్బంది పడుతున్న మాడుగుల నియోజకవర్గం మామిడిపాలెం కు చెందిన నెక్కల సత్తిబాబుకు రూ.62,000/-,పెందుర్తి నియోజకవర్గం సబ్బవరం మండలం సూరెడ్డిపాలెం కు చెందిన గొర్లి రమణమ్మ కు రూ.37,100/- సహాయనిధి చెక్కులను అందజేశారు.కష్టకాలంలో తమ దరఖాస్తును ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాయం అందేలా చేసిన ఎమ్మెల్యేకు బండారుకు లబ్ధిదారులు ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం అందిస్తున్నప్పటికీ,ఆ పథకం పరిధిలోకి రాని కొన్ని క్లిష్టమైన చికిత్సలకు మరియు ఇతర అత్యవసర ఖర్చులకు



సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే బండారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా టి ఎన్ టి యు సి అధ్యక్షులు రొంగలి గోపాలకృష్ణ,పరవాడ మండల తెలుగు యువత అధ్యక్షుడు పైల చిన అక్కునాయుడు,లోకిరెడ్డి సన్యాసినాయుడు(అభి ), భోజంకి అప్పలనాయుడు, వెన్నెల గిరి,బండారు నర్సింగరావు మరియు పలువురు తెదేపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమలం గూటికి ప్రముఖ వ్యాపారవేత్త, సేవాపరుడు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం వి ఆర్)




**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 19, మేజర్‌న్యూస్:** జిల్లా రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకోబోతోంది. సుదీర్ఘ కాలంగా తన సేవా కార్యక్రమాలతో సామాన్యుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త, సంఘ సేవకుడు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం వి ఆర్) భారతీయ జనతా పార్టీ (బీజేపీ) లో చేరబోతున్నారనే వార్త ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయన కాషాయ తీర్థం పుచ్చుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.వ్యాపార రంగంలో రాణిస్తూనే, అనకాపల్లి పరిసర ప్రాంతాల్లోని నిరుపేదలకు, అట్టడుగు వర్గాలకు అండగా నిలవడంలో ఎం.వి.ఆర్ ఎప్పుడూ ముందుంటారు. విద్య, వైద్యం, మరియు సామాజిక అభివృద్ధిలో ఆయన చేసిన కృషి అమోఘం. ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వం, దేశాభివృద్ధి పట్ల బీజేపీకి ఉన్న అంకితభావం పట్ల ఆకర్షితులై, ఆ పార్టీ ద్వారా ప్రజలకు మరింత విస్తృతంగా సేవ చేయాలని ఆయన నిర్ణయించుకున్నట్లు సమాచారం. విజయరామరాజుపేట కాపు సంఘం యువకులు ఎం వి ఆర్ కు ఉగాది శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు, ఎం.వి.ఆర్ బిజెపిలో జాయిన్ అవుతున్నారని విషయం తెలియగానే అనకాపల్లిలోని ఆయన నివాసానికి చేరుకొని శు భాకాంక్షలు తెలియజేసారు. అలాగే, ఆయన అభిమానులు శ్రేయోభిలాషులతో ఎం వి ఆర్ కార్యాలయం సందడిగా మారింది.

# వర్షంలోనూ మారుమోగిన అన్నమయ్య కీర్తనలు

### - మూడో రోజు కొనసాగుతున్న అమ్మవారి రాష్ట్ర పండుగ మహోత్సవాలు

**అనకాపల్లి, మార్చి 19, మేజర్‌న్యూస్:** పట్టణంలో నూకంబిక అమ్మవారి కొత్త అమావాస్య పండుగ ఉత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగుతున్నాయి. పట్టణంలో స్థానిక ఎన్టీఆర్ మైదానంలో నెలరోజుల పాటు నిర్వహిస్తున్న ఈ ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నాయి.ఈ ఉత్సవాల్లో భాగంగా గురువారం కురిసిన వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సుమారు 500 మంది మహిళలు సామూహిక లలిత సహస్రనామ పారాయణం నిర్వహించారు. అనంతరం అన్నమయ్య కీర్తనలు ఆలపిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఉద్దీపన చేశారు. వర్షంలోనూ భక్తులు చూపిన భక్తి, నిబద్ధత ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.నెలరోజుల పాటు కొనసాగనున్న ఈ కార్యక్రమాల్లో వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తిమ్మా పాత్రుని చక్రవర్తి, సకల గోవింద్ , గండేపల్లి మురళి, తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.



# దేవాదాయశాఖ ఆధ్వర్యంలో

## ఉగాది పంచాంగ శ్రవణం



**అనకాపల్లి ప్రతినిధి ,మార్చి 19, మేజర్‌న్యూస్:** శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది సందర్భంగా ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబిక అమ్మవారి దేవాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో ఉగాది మహోత్సవములు 2026 ఘనంగా నిర్వహించారు. ఉగాది మహోత్సవాన్ని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రేజేటి చక్రవర్తి పండితుల వారిచే పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ , అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తదితరులు పంచాంగ శ్రవణాన్ని విన్నారు. పంచాంగశ్రవణంలో, దీని ద్వారా కొత్త తెలుగు సంవత్సరం 2026లో గ్రహస్థితులు, పాడిపంటలు, రాశి ఫలాలు, ఆదాయ వ్యయాలు, కొత్త ఏడాది అనుకూలతలు, ప్రతికూలతలు, వర్షాలు వంటి భవిష్యత్తుకు సంబంధించిన అంచనాలను వివరించారు. అనంతరం విశిష్ట పండితులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ కాలెండర్ చరిత్రలో నిలిచిపోతుంది

### - తెదేపా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి విఠల్ రావు



**పలాస, మార్చి 19, మేజర్ న్యూస్.** :దేశ చరిత్రలో కూటమి ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ చరిత్రలో నిలిచిపోతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్,టీడీపీ పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి పీరుకట్ల విఠల్ రావు తెలిపారు.ఈ మేరకు గురువారం సాయంత్రం పత్రికా ప్రకటన విడుదల చేసారు.మంత్రి నారా లోకేష్ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి వీలుగా జాబ్ క్యాలెండరు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఉగాది నాడు తెలుగువారికి కానుకగా ఇచ్చారని అభివర్ణించారు.ఈ సందర్భంగా మంత్రి లోకేష్ కు విఠల్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

# కిడ్నీ రోగికి ఆర్థిక సహాయం



**పలాస, మార్చి 19, మేజర్ న్యూస్:**పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధి మూడవ వార్డు పెంటిభద్ర గ్రామానికి చెందిన సవర కూర్మారావు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు.వ్యాధి తీవ్రత కావడంతో డయాలసిస్ చేయించు కుంటున్నారు.నిరుపేద కావడంతో విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి లొడగల కామేశ్వరరావు కాశీబుగ్గ కిడ్నీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సవర కూర్మారావును పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం సవర కూర్మ రావుకు 20,500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు సవర రాంబాబు,కొండే నర్సింహులు,టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.